POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)


సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly BADAR Qadian Telugu

సంపుటి 2
సంచిక 34
వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

24 ఆగష్టు 2017, 01 జుల్ ఖాయిదా1438హి.ఖ, 24 జహూర్ 1396, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**యదార్థమేమనగా ఆమోదితులతో అల్లాహ్ తఆలా వ్యవహారము మిత్రుత్వముగా యుండును. ఒక సారి అతడు వారి దుఆలను ఆమోదించును, మరొకసారి తన ఇష్టమును వారితో ఒప్పించును.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

**22వ చిహ్నము:-** నా తండ్రి సూర్యుడు అస్తమించిన తరువాత మరణించునని నాకు ఇప్పుడే అందిన వార్తను నేను ఇక్కడ వ్రాసాను. నేను కూడ ఒక మానవుడినే అయి నందున ఈ విషయం తెలియడంతో ఎంతో ఆవేదకు గురి అయ్యాను. ఎందుకనగా నా జీవిత భుత్యం అంతా వారిపైనే ఆధారపడి యుండెను. వారు ఆంగ్లేయ ప్రభుత్వం నుండి పించను పొందేవారు. అంతేగాకా వారికి ఒక పెద్ద మొత్తమును బహుమానముగా అందించబడేది. అది కేవలం వారి జీవితంతోనే ముడిపడి యుండెను. అందుకే వారి మరణం తరువాత నా జీవితం ఏమిటని? ఆలోచించసాగాను. ఇకపై నన్ను బహుశా క్లిష్ట పరిస్థితులు, పేదరికం వెంటాడుతాయని భయపడ్డాను. ఈ ఆలోచనలన్ని ఒక మెరుపులా ఒకే ఒక్క క్షణ కాలంలోనే నా మధిలో కదిలినవి. అప్పుడే మైకం కమ్ముకొని ఈ రెండవ దైవవాణి అందినది. اَلَیۡسَ اللّٰہُ بِکَافٍ عَبۡدَہٗ అనగా అల్లాహ్ తన దాసునికి సరిపోడా?.

ఒక గాయమునకు ఔషదము పట్టించడముతో అది ఒక్కసారిగా మానిపోయినట్లు ఈ దైవవాణితో నా హృదయమునకు ఎంతో ధైర్యము చేకూరెను. మనోధైర్యంను నింపుటకు దైవవాణిలో ఒక స్వాభావిక ప్రత్యేకత ఉండును. దైవవాణిపై గల పూర్తి విశ్వాసమే ఆ ప్రత్యేకతకు మూలం. వాస్తవమేమనగా ఈ విషయమును ఎన్నో సార్లు పరీక్షించడం జరిగింది. అయినా కూడ విచారణకరమైన విషయమేమనగా, దైవవాణి అవతరిస్తుందని నేను వాగ్ధానం చేసినా కూడ అవి దైవవాణులేనా? అని అనుమానిస్తుంటారు. పైగా నాపై అవతరించి దైవవాణులన్నింటిని ఊహాజనకమైనవిగా భావిస్తూ, అవి దేవుని వాణులా? లేకా దెయ్యానివా? అర్థం కావడం లేదని, పైగా వాటితో లాభము కన్న నష్టమే ఎక్కువ వాటిల్లునని అంటూ ఉంటారు. కాని నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునదేమనగా, నేను ఏ విధముగానైతే అల్లాహ్ పవిత్ర గ్రంథమును, మరియు అతని ఇతర గ్రంథములను విశ్వసించునట్లే ఈ దైవవాణులు కూడ దేవుని నుండే అవతరించాయని విశ్వసించెదను. అంతేగాకుండా పవిత్ర ఖుర్ఆన్‌ను దేవుని వాక్యములని ఏ విధముగానైతే నేను నిశ్చయముగా నమ్ముచున్నానో అదే విధముగా నా పై అవతరించిన వాణులను కూడ దేవుని వాక్యములని పూర్తి స్థాయిలో నమ్ముచున్నాను. ఎందుకనగా వాటిలో నేను దేవుని ప్రతిమను, దైవ తెజస్సును చూస్తున్నాను. వాటి ద్వారా దేవుని అద్భుత నిదర్శనాలను పొందుచున్నాను. ఏది ఏమైనప్పటికి నాపై اَلَیۡسَ اللّٰہُ بِکَافٍ عَبۡدَہٗ అను ఈ దైవవాణి అవతరించి నప్పుడు దేవుడు నన్ను వృధా కానివ్వడని నేను గ్రహించాను. అప్పుడు నేను ఖాదియాన్ నివాసి అయినా కత్రి జాతికి చెందిన ఒక హిందువు మలాఅమల్‌ను పిలిచి ఈ దైవవాణిని అతనికి వ్రాసిచ్చాను. అతడు నేటికి జీవించే ఉన్నాడు. అతనికి ఆ దైవవాణి వ్రాసిచ్చి, పూర్తి కథనమును వివరించాను. ఆపై హకీం మౌల్వీ ముహమ్మద్ షరీఫ్ కలానూరి గారి ద్వారా ఒక రాయిపై ఈ దైవవాణిని చెక్కించి ఒక ఉంగురంలా తయారు చేయించి తీసుకవచ్చుటకు అతనిని అమృతసర్ పంపించాను. తరువాత కాలంలో అతడు ఇంతటి వైభవోపైతమైన దైవవాణికి సాక్ష్యముగా నిలవాలనే ఆకాంక్షతో ఈ పని కోసం నేను ఆ హిందువును ఎంచుకున్నాను. మొత్తానికి మౌల్వీ గారి సహకారంతో కేవలం 5 రూపాయలకే ఉంగరంను తయారు చేసుకొని వచ్చాడు. నేటికి ఆ ఉంగరం నావద్దనే ఉన్నది....... నా జీవిత భుత్యమంతయు కేవలం నా తండ్రికి లభించే కొద్దిపాటి పించను నగదుపైనే ఆదారపడి యున్న మరియు బాహ్య ప్రపంచములో నన్ను ఎవరు గుర్తించని కాలంలో ఈ దైవవాణి అవతరించింది. ఈ ప్రపంచానికి నేనొక అపరిచితుడిని. ఖాదియాన్ వంటి ఒక కుగ్రామములో ఒక అపరిచితుని వలే జీవితం కొనసాగిస్తుంటిని. కాని ఆ తరువాత కాలంలో దేవుడు తన భవిష్యవాణి ప్రకారం ఒక ప్రపంచమునే నావైపు మళ్ళించెను. క్రమేణా సాఫల్యము పొందుటకు నాకు ఎంతగా ఆర్థిక సహాయమును అందించినాడనగా, అతని ఆ సహాయమునకు కృతజ్ఞతలు తెల్పుటకు కూడ నా వద్ద పదాలు లేవు. నా పరిస్థితిని చూసినచో ఈ ధర్మ కార్యక్రమానికి చివరికి ప్రతి నెల 10 రూపాయాలు సహాయం చేస్తారనే నమ్మకం కూడ లేకుండెను. కాని మట్టి నుండి మాణిక్యంను వెలికితీసే మరియు గర్వితుడిని మట్టిలో కల్పించే ఆ దేవుడే నాకు సహాయమును అందించుటకు ముందుకు వచ్చెను. నేటికి అక్షరాల మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందినదని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను. బహుశా అంతకు మించిన సహాయమే అంది ఉండవచ్చును. ప్రతి నెల అతిథుల ఆతిథ్యంనకే సుమారుగా 1500 రూపాయలు ఖర్చు అవుచున్నాయి. ఇలా సంవత్సరాల తరబడి ఈ ఆతిథ్య వ్యవస్థ కొనసాగుతూనే యున్నది. దైవ సహాయం ఎంతగా అందినదో ఈ ఒక్క వ్యవస్థ ద్వారనే అర్థం చేసుకోవచ్చును. ఇవియే గాకా ఖర్చుతో కూడిన ఇతర వ్యవస్థలు అనగా మదర్సా, పుస్తక ప్రచురణ మొ॥నవి వేరుగా గలవు. కావున ఈ భవిష్యవాణి اَلَیۡسَ اللّٰہُ بِکَافٍ عَبۡدَہٗ పరీక్షించినచో అది ఎంత వైభవముగా, ఎంత స్పష్టముగా, ఎంత ఘనంగా పూర్తి అయినదో అర్థమవును. ఇది ఒక అసత్యుని లేదా దెయ్యపు ఆలోచనలు గలవాని నుండి సాధ్యమయ్యే పనియేనా? కాదు. ఇది కేవలం ఆ దేవుని పనియే. అతని చేతిలోనే గౌరవం, అవమానం, కీర్తి, అపకీర్తులు గలవు. నేను తెల్పుచున్న ఈ విషయంపై మీకు ఇంకా నమ్మకం కుదరనిచో 20 సంవత్సరముల క్రితం నాటి రిజిష్టర్ పోస్టల చిట్టాను తెప్పించుకొని చూడుము. ఇన్ని సంవత్సరాలలో అతడు ఎంతగా ఆర్థిక సహాయమును అందించినాడో మీకే తెలుస్తుంది. కేవలం రిజిష్టర్ పోస్ట్ ద్వారనే వచ్చిన ఆర్థిక సహాయమే కాకుండా, వేల రూపాయలను ప్రజలు స్వయముగా ఖాదియాన్‌కు వచ్చి వారి స్వహస్తాలతో అందించేవారు, మరి కొందరు మూసిన ఉత్తరాలలో నోట్లను పెట్టి పంపించేవారు.

(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 219-221)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం: (చివరి భాగం)

## ఒకే వేదికపై మూడు తలాక్‌ల ధార్మిక వాస్తవికత మరియు మహిళల హక్కులు.

మహిళలకు ఇస్లాం ధర్మము ఎంతో ఉపకారం చేసినది. భార్యలతో మర్యాదగా వ్యవహరించడం, వారి హక్కులను గూర్చి ఇస్లాం బోధించిన బోధనలను ఇచట మేము ప్రత్యేకముగా ప్రస్తావిస్తున్నాము. భార్యలతో మర్యాదగా నడుచుకోవాలని బోధిస్తూ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలుపెను.

(1) يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا يَحِلُّ لَكُمْ أَن تَرِثُوا النِّسَاءَ كَرْهًا ۖ وَلَا تَعْضُلُوهُنَّ لِتَذْهَبُوا بِبَعْضِ مَا آتَيْتُمُوهُنَّ إِلَّا أَن يَأْتِينَ بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ ۚ وَعَاشِرُوهُنَّ بِالْمَعْرُوفِ ۚ فَإِن كَرِهْتُمُوهُنَّ فَعَسَىٰ أَن تَكْرَهُوا شَيْئًا وَيَجْعَلَ اللَّهُ فِيهِ خَيْرًا كَثِيرًا ○

అనువాదము: ఓ విశ్వాసులారా! మీరు బలవంతముగా మీ భార్యల ఆస్థికి వారసులు కావడం సమజసం కాదు, మీరు వారికి ఇచ్చినదానిలో నుండి కొంత భాగమును తిరిగి తీసుకొను ఉద్దేశముతో వారిని బాధించకుము, ఒకవేళ వారు ఏదేని సిగ్గు మాలిన పనికి పూనుకున్నచో (పైన పేర్కొనబడిన ఆదేశము ప్రకారము తీసుకోవచ్చును). వారి పట్ల మర్యాదగా వ్యవహరించుము. ఒకవేళ మీరు వారిని అయిష్టపడుచున్నచో (గుర్తుంచుకొనుము) బహుశా అల్లాహ్‌తాలా మీరు అయిష్టపడు ఒక అంశంలోనే మీకు ప్రయోజనం చేకూర్చు సామాగ్రిని ఏర్పర్చవచ్చును.

ఈ సూక్తిలో **వ ఆషిరు హున్నా బిల్ మాఅరుఫి** అనే పదాలతో మీ భార్యల పట్ల మర్యాదగా ప్రవర్తించుమని ఎంతో విశిష్టమైన బోధనను బోధించడమైనది. అంతేగాకా మీ భార్యలకు వారి పితృతార్జితం నుండి లభించిన ఆస్థిని బలవంతముగా తమ ఆధీనంలోకి తీసుకొనుటకు ప్రయత్నించకుము అని కూడ ఆదేశించడమైనది. అంతేగాకా మీరు మీ భార్యలకు ప్రేమతో ఇచ్చిన కానుకలను తిరిగి తీసుకొనుటకు ప్రయత్నించరాదని హెచ్చరించడమైనది. ఒకవేళ ఎవరైనా తన భార్యను అయిష్టపడుచున్నచో మరొక్క సారి వారి ఆలోచనలను సరిచూసుకొమ్మని హితబోధ చేయడమైనది, ఎందుకనగా మీరు వ్యతిరేకిస్తున్న మీ భార్యలోనే బహుశా అల్లాహ్ తాలా మీ ఉజ్వల భవిష్యత్తుకు కావలసిన శుభములను అనుసంధానం చేసి ఉండవచ్చును. కావున ఈ విషయంలో జాగ్రత తీసుకోవలెను.

మరల అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా బోధించెను. وَلَهُنَّ مِثْلُ الَّذِي عَلَيْهِنَّ بِالْمَعْرُوفِ (బఖ్రాహ్: 229). ధర్మ శాస్త్రము ప్రకారము స్త్రీలపై పురుషులకు ఉన్నంత హక్కు పురుషులపై స్త్రీలకు ఉండును.

ఈ సూక్తిలో ప్రత్యేకించి మహిళల హక్కులను గూర్చి విడమర్చి చెప్పడం జరిగినది. జమాఅత్ అహ్మదియ్య రెండవ ఖలీఫా హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ గారు وَلَهُنَّ مِثْلُ الَّذِي عَلَيْهِنَّ بِالْمَعْرُوفِ తఫ్సీరే కబీర్‌లో ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా వ్రాసిరి: " ఈ సూక్తిలో సమానత్వంను గూర్చి విడమర్చి చెప్పడం జరిగింది. అనగా మానవులైనందున స్త్రీ, పురుషులు ఇరువురికి సమానమైన హక్కులు గలవు. ఏ విధముగానైతే భర్తల హక్కులను నెరవేర్చడం భార్యల బాధ్యతగా పేర్కొనడం జరిగినదో అదే విధముగా భార్యల హక్కులను నెరవేర్చడం కూడ భర్తల బాధ్యతగానే పేర్కొనడం జరిగింది.

హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు పూర్వం వరకు మహిళల హక్కులను ఎవరు సమర్ధించలేదు. పైగా వారిని చలనం గల ఆస్థిగా భావించేవారు. వారి జీవిత లక్ష్యం కేవలం పురుషుల కోరికలను తీర్చు వారిగానే లెక్క కట్టేవారు. ........ కేవలం ఇస్లాం ధర్మము మాత్రమే ఆ నాటి నుండి నేటి వరకు మహిళల మానవత వాదమును ప్రపంచము నలుమూలలో చాటి చెప్పినది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే ప్రథమముగా మహిళలకు సమానమైన హక్కులను కల్పించారు. పై సూక్తి యొక్క భావంను ప్రజల హృదయాలలో స్థిరపర్చారు. మహిళలను గౌరవించడం, వారి హక్కులను నెరవేర్చడం, వారి విశిష్టతలను వివరించడం మొ॥ అంశాలను గూర్చి వారు(స) పేర్కొన్న దానిలో 10 వంతు కూడ మరే ఇతర ధార్మిక స్థాపకులు పేర్కొనలేదని చరిత్రయే సాక్షమిస్తున్నది.

అదే విధముగా వితంతువుల హక్కులను గూర్చి తెల్పుచూ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలుపెను. وَأَنكِحُوا الْأَيَامَىٰ مِنكُمْ (అన్నూర్:33). మీ మధ్యలో ఉన్న వితంతువులకు వివాహం చేయుము.

వితంతువులలో మరల వివాహం చేసుకొను వయస్సు గలవారికి వివాహం చేయమని ఆదేశిస్తూ ఇస్లాం ధర్మము వితంతువులపై కూడ ఎంతో ఉపకారం చేసినది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పూర్వం వితంతువుల వివాహంను గూర్చి ఎవరు ఆలోచించలేదు. కాని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆదేశమును ఆచరించి ప్రపంచములో ఆదర్శమూర్తిగా నిలిచిరి. వారు వివాహమాడిన వారిలో కేవలం ఒక్కరు మాత్రమే కన్య, మిగితా వారందరు వితంతువులే. ఒక పవిత్రమైన, ప్రశాంతమైన సమాజ నిర్మాణం కోసం వారు (స) ఎంతటి అద్భుతమైన బోధనలను బోధించిరో చూడడండి. ఇస్లాం ధర్మముపై ఆలోపణలు చేయు వారు ఇలాంటి అద్భుతమైన బోధనలను గూర్చి క్షుణ్ణముగా అధ్యాయణం చేయాలి. ప్రత్యేకించి పూర్వం కాలపు దురాచారలను గూర్చి అధ్యాయణం చేయాలి. గతంలో వితంతువులను దుశ్శకునంగా భావిస్తూ, వారిని హేళన చేస్తుండగా వాటిని నుండి కాపాడుకొనుటకు వారు తమ భర్తల చితిలో ఆత్మర్పణం చేసుకొని తనువు చాలించేవారు. నేడు కూడ వారి పరిస్థితి దయానీయముగానే యున్నది.

మరల మహిళలపై ఇస్లాం చేసిన ఉపకారమేమనగా, భర్తలు తమ భార్యలకు ఒక నిర్దిష్ట మూల్యంను చెల్లించాలని నిర్ధేశించింది. దానినే ఇస్లాం భాషలో మెహర్ ( కన్యా శుల్కం) అందురు. దీనిని చెల్లించుట ప్రతి భర్త బాధ్యత. గత సంచికలో పేర్కొనట్లుగా మెహర్ (కన్యా శుల్కం) మూల్యంగా జమాఅత్ అహ్మదియ్య రెండవ ఖలీఫా హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ గారు 6 నెలల సంపాధన నుండి ఒక సంవత్సరపు సంపాధనను చెల్లించవలెనని సూచించిరి. ఇస్లాం ధర్మము ఈ మెహర్ (కన్యా శుల్కం) ను చెల్లించు విషయంలో ఏ విధముగానైతే అప్పును చెల్లించుటకు తాపత్రయం చూపెదరో అదే విధముగా మెహర్‌ను చెల్లించుటలో కూడ తాపత్రయం చూపవలెనని ఆదేశించినది. మెహర్ భార్య హక్కు, కావున ఆ ధనమును ఆమె తన ఇష్టానుసారంగా ఖర్చు చేసుకోవచ్చును. ఒకవేళ భర్త మెహర్ చెల్లించకుండా అర్ధాంతరంగా చనిపోయినచో, అట్టి ధనమును అప్పును తీర్చునట్లుగానే భర్త ఆస్థిలో నుండి మెహర్ ధనమును భార్యకు చెల్లించవలసి ఉంటుంది. మెహర్ నిర్ణయించడంలో ఎన్నో ప్రయోజనాలు గలవు. కొన్ని సమయాలలో ఈ ధనము భార్యకు అతి పెద్ద తోడుగా ఆధారమిస్తుంది. మెహర్‌ను తప్పక చెల్లించాలని పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రత్యేక శ్రద్ధను కనబర్చడం జరిగింది. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను: "**వ ఆతున్నిసాఅ సదుఖాతి హిన్న నిహ్‌లతన్**" (నిసా:5). మీ మహిళలకు మనస్ఫూర్తిగా మెహర్‌ను చెల్లించండి.

فَمَا اسْتَمْتَعْتُم بِهِ مِنْهُنَّ فَآتُوهُنَّ أُجُورَهُنَّ فَرِيضَةً ۚ وَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيمَا تَرَاضَيْتُم بِهِ مِن بَعْدِ الْفَرِيضَةِ ۚ إِنَّ اللَّهَ كَانَ عَلِيمًا حَكِيمًا ○

(8వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

వచ్చే శుక్రవారము నుండి ఇంగ్లాండ్ వార్షిక సభ (జల్సా సాలానా) ప్రారంభమగును. ఇన్‌షా అల్లాహ్. అల్లాహ్ తాలా కృపానుసారము సభలో పాల్గొనుటకు ఇతర దేశముల నుండి అతిథులు చేరుకొంటున్నారు. సభ రోజులు చేరువవుతున్న కొలది సమీప, దూర దేశముల నుండి అథితులు అధికముగా చేరుకుంటారు. అదే విధముగా ఇంగ్లాండ్‌లోని ఇతర నగరాల నుండి కూడ అథితులు త్వరలోనే చేరుకుందురు.

ఈ వార్షిక సభ నుండి శుభములు పొందుటకు కేవలం అహ్మదీయులే గాకా ఇతర దేశాల నుండి అహ్మదీయేతరులు, ముస్లిమేతరులు కూడ అధిక సంఖ్యలో పాల్గొనుచున్నారు. వారిలో ప్రభుత్వ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, విద్యావేత్తలు, ప్రభావశీలురు మొ॥ వారు ఉంటారు. అదే విధముగా ప్రెస్ & మీడియా వారు అధిక సంఖ్యలో పాల్గొనుటకు ఆసక్తి చూపుతున్నారు. మన సభలో పాల్గొనే వీరందరు మన ప్రతి పనిని అతి సూక్ష్మ దృష్టితో చూస్తుంటారు, ఆ తరువాత ప్రభావితులవుతారు. ప్రత్యేకించి వారు మన స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలను, కార్య కర్తలను చూసినప్పుడు వారి ప్రచారానికి మార్గాలు సుగుమం అవుతుంటాయి. మిక్కిలి పరిచయం ఏర్పడుతుంది. ఫలితముగా వారికి జమాఅత్‌ను గూర్చి అధికముగా తెలుసుకొనుటకు అవకాశం లభిస్తుంది. కావున ఈ రోజులలో స్వచ్ఛంధముగా సేవలందించే మన సేవకులు, స్త్రీలు, పురుషులు, బాల బాలికలు నిశబ్ధ ప్రచారానికి మూల కారకులగుదురు. ప్రెస్ ద్వారా కూడ జమాఅత్ పరిచయం ప్రపంచ నలు మూలలకు వ్యాపిస్తుంది.

మనకు ఇబ్బంది కలిగించు పరిస్థితులు ఏర్పడినను స్వయముగా ఆ ఇబ్బంధులను భరిస్తూ అతిథికి విశ్రాంతి, సౌకర్యములను కలిగించుటకు ప్రయత్నించవలెను. అన్ని విభాగాల అధికారులకు నేను తెల్పునదేమనగా, అధికారులు మృదుత్వమును కల్గియున్నచో, వారి ప్రవర్తనలు మంచిగా ఉన్నచో, వారిలో ఓర్పు, సహనం ఉన్నచో, ఎవరైనా కోపగించినను తట్టుకొను సామర్థ్యం వారిలో ఉన్నచో వారి ఉపాధికారులు, సహాయకులు కూడ అట్టి ప్రవర్తనలనే అనుసరించెదరు, అతిథుల పట్ల ప్రదర్శించెదరు.

ఆతిథ్య విషయంలో నేను మీకు చెప్పదలచిన మరో విషయమేమనగా అతిథుల ధార్మిక స్థితిని మెరుగు పర్చు విషయంలో, వారికి శిక్షణనిచ్చు విషయంలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకముగా దృష్టిని సారించేవారు. ఒక హదీసు కథనములో ఇట్లు గలదు. వచ్చిన అతిథులకు వారు భోజనము వడ్డించిన తరువాత అతిథుల కోరిక మేరకు మస్జీదులో నిద్రించుటకు పంపేవారు. అనంతరం ఉదయం ఫజర్ నమాజు కొరకు అందరిని నిద్రలేపేవారు.

మొత్తానికి ఈ జాల్సా ఏర్పాట్లన్నియు తాత్కాలికముగా చేయడం జరుగుతుంది. ఈ తాత్కాలిక ఏర్పాట్ల వలన నిర్వాహణలో తప్పకుండా కొన్ని లోటుపాట్లు చోటు చేసుకుంటాయనే విషయము నాకు కూడ తెలుసు. కొన్ని సందర్భాలలో శాశ్వత ఏర్పాట్లలో కూడ కొన్ని లోటు పాట్లు చోటు చేసుకుంటాయి. కాని మనము సాధ్యమైనంత వరకు మన శక్తి సామార్థ్యములన్నింటిని కూడగట్టుకొని మన వద్ద ఉన్న వనరులను ఉపయోగిస్తూ అతిథులకు మెరుగైన సేవలందించుటకు కావలసిన ప్రయత్నములన్నింటిని చేసి చూపాలి.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 21 జులై 2017 (21 వఫా 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ- اَلرَّحْمٰنِ الرَّحِيْمِ- مٰلِكِ يَوْمِ الدِّيْنِ-
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ- اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ-
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ-

వచ్చే శుక్రవారము నుండి ఇంగ్లాండ్ వార్షిక సభ (జల్సా సాలానా) ప్రారంభమగును. ఇన్‌షా అల్లాహ్. అల్లాహ్ తాలా కృపానుసారము సభలో పాల్గొనుటకు ఇతర దేశముల నుండి అతిథులు చేరుకొంటున్నారు. సభ రోజులు చేరువవుతున్న కొలది సమీప, దూర దేశముల నుండి అథితులు అధికముగా చేరుకుంటారు. అదే విధముగా ఇంగ్లాండ్‌లోని ఇతర నగరాల నుండి కూడ అథితులు త్వరలోనే చేరుకుందురు.

ఈ వార్షిక సభ నుండి శుభములు పొందుటకు కేవలం అహ్మదీయులే గాకా ఇతర దేశాల నుండి అహ్మదీయేతరులు, ముస్లిమేతరులు కూడ అధిక సంఖ్యలో పాల్గొనుచున్నారు. వారిలో ప్రభుత్వ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, విద్యావేత్తలు, ప్రభావశీలురు మొ॥ వారు ఉంటారు. అదే విధముగా ప్రెస్ & మీడియా వారు అధిక సంఖ్యలో పాల్గొనుటకు ఆసక్తి చూపుతున్నారు. మన సభలో పాల్గొనే వీరందరు మన ప్రతి పనిని అతి సూక్ష్మ దృష్టితో చూస్తుంటారు, ఆ తరువాత ప్రభావితులవుతారు. ప్రత్యేకించి వారు మన స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలను, కార్య కర్తలను చూసినప్పుడు వారి ప్రచారానికి మార్గాలు సుగుమం అవుతుంటాయి. మిక్కిలి పరిచయం ఏర్పడుతుంది. ఫలితముగా వారికి జమాఅత్‌ను గూర్చి అధికముగా తెలుసుకొనుటకు అవకాశం లభిస్తుంది. కావున ఈ రోజులలో స్వచ్ఛంధముగా సేవలందించే మన సేవకులు, స్త్రీలు, పురుషులు, బాల బాలికలు నిశబ్ధ ప్రచారానికి మూల కారకులగుదురు. ప్రెస్ ద్వారా కూడ జమాఅత్ పరిచయం ప్రపంచ నలు మూలలకు వ్యాపిస్తుంది. సాధారణ రోజులలో, అప్పుడప్పుడు ఏవేని దుర్ఘటణలు సంభించినప్పుడు ప్రెస్ వారి దృష్టి మన వైపు అధికముగా మరులుతుంది. ఉదా॥ యూరప్‌లో జరిగిన ఉగ్ర దాడుల తరువాత, ఆ దాడులను ఖండిస్తూ, స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను తెలియజేయుటకు స్త్రీ, పురుషులతో కూడిన మన జమాఅత్ బృందాలు చాలా వరకు ప్రయత్నించాయి. ఈ కార్యక్రమాలను విజయవంతము చేయుటలో మన జమాఅత్ ప్రెస్ & మీడియా వారు కూడ గొప్ప పాత్ర పోషించిరి. మన మురబ్బీల ఇంటర్వ్యూలు కూడ అధికముగా ప్రసారం చేశారు. ఇస్లాం శాంతియుత బోధనలను ప్రచారం చేస్తున్నామనే కారణంతో ప్రపంచ ప్రెస్ & మీడియా జమాఅత్ నామమును ప్రపంచమునకు పరిచయం చేసింది. ఇలాంటి సంఘటణలు చోటు చేసుకున్న ప్రతి సారి జమాఅత్ నామమును శాంతిని నెలకొల్పు ఇస్లాం వర్గముగా ప్రపంచానికి పరిచయం చేస్తుంది. మొత్తానికి ఈ విధముగా కూడ అనగా వార్షిక సభల ద్వారా కూడ జమాఅత్ పేరును ప్రపంచ నలుమూలలకు వ్యాపింపజేయుటకు అల్లాహ్ తాలా అనేక ఏర్పాట్లను సిద్ధం చేశాడు.

సభ ప్రసారములు, ఉపన్యాసముల ద్వారా అహ్మదీయులు ఆధ్యాత్మికలో

ప్రగతి చెందుటకు ప్రయత్నించగా అహ్మదీయేతర అతిథులు, మీడియా వారు విజ్ఞాన, విశ్వాసభరితమైన మన బోధనలను వినుటకు, నేర్చుకొనుటకు సభలో పాల్గొందురు. అదే విధముగా సభ పరిసరాలతో మరియు అహ్మదీ స్త్రీ, పురుషులు అందించు ఉచిత సేవ, ఆతిథ్య స్ఫూర్తిని వారు చూస్తూ ఇస్లాం అందమైన బోధనలను ఆచరణ రూపంలో ఆస్వాదించెదరు. నేను ముందుగా తెల్పినట్లుగా ప్రచార నిర్వాహణలో ఇది అతి పెద్ద సాధనమగును. ఇందులో స్వచ్ఛంద సేవకుల పాత్ర గలదు. సేవకులు ఏ చోట పని చేసిన, ఏ విధముగా పని చేసినా వారికి ఒక ప్రత్యేక ప్రాముఖ్యత గలదు. ఈ ప్రాముఖ్యతను క్రింది స్థాయి సేవకుల నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు అందరు గుర్తుంచుకోవలెను. నిస్వార్థముగా పని చేయు ఒక సహాయ సేవకుడు అనగా మంచి నీళ్లు అందించే బాలుడైనను అతని వ్యవహారము, స్ఫూర్తి అల్లాహ్ తాలా ప్రీతిని పొందునట్లు చేయడమే గాకా, ఇతరులను కూడ అవి ప్రభావితం చేయును. సభలో పాల్గొను అతిథులు ఈ విషయాన్ని వ్యక్తపరుస్తారు.

అదే విధముగా సహాయకులతో పాటు అధికారులు కూడ తమ సిబ్బంది, సహాయకులనే సేవ చేయువారిగా భావించకుండా, స్వయముగా వారు కూడ వినమ్రతతో ఒక సహాయకుని, సాధారణ సేవకుని వలె పని చేయుటకు ప్రయత్నించవలెను. తమ సిబ్బందితో పాటు ఇతరులతో, అతిథులతో మృదువుగా, వారికి సహకరించు రీతిలో వ్యవహరించవలెను. ముఖము నిరాడంబరతతో పాటు చిరునవ్వు చిందించేలా కనిపించవలెను. మాటలో మృదుత్వము, ప్రవర్తనల రీత్య ఉన్నత లక్షణాల ప్రామాణికములు కూడ బహిర్గతము కావలెను.

ఆతిథ్య విభాగము ఎంతో ముఖ్యమైనదని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఆతిథ్యమనగా కేవలం భోజనము వడ్డించడం, మంచి నీళ్లు అందించడం లేదా బస చేయుటకు తగిన ఏర్పాట్లు చేయడం కాదు. జల్సా సాలానాలోని ప్రతి విభాగము కూడ ఆతిథ్య విభాగముగానే పరిగణించ బడుతుంది. ఆ విభాగాలకు ఏ పేరైనా పెట్టవచ్చును. జల్సాలో పాల్గొన్న ప్రతి వ్యక్తి అతిథుడు. వారి అవసరాలను పూర్తి చేయుట, తమకు అందుబాటులో ఉన్న వసతులను కల్పించుట జల్సా సేవకై నియమితులైన ప్రతి ఒక్కరి కర్తవ్యము. ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ భావాలను వ్యక్తపరిచారు: అవి మన కార్యాచరణకు ప్రధాన సూత్రాలు. ఒక సంధర్భమున వారిట్లనిరి. ఏ అతిథికి ఏ ఇబ్బంది కలుగకూడదని నేను ఎల్లప్పుడు ఆలోచిస్తూనే ఉంటాను. అందుకు సాధ్యమైనంత వరకు అతిథులకు విశ్రాంతి కలిగించాలని ఎల్లప్పుడు ఆదేశిస్తుంటాను." మరల ఇట్లనిరి: "అతిథి హృదయము అద్దము వలె నాజుగ్గా ఉండును. ఏ చిన్న వస్తువు తగిలినా అది పగిలిపోవును."
(మల్ఫూజాత్, సంపుటి 5, పుట 406. ముద్రణ1985, ప్రచురణ లండన్)

కావున మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలసిన విషయమేమనగా, మనకు ఇబ్బంది కలిగించు పరిస్థితులు ఏర్పడినను స్వయముగా ఆ ఇబ్బంధులను భరిస్తూ అతిథికి విశ్రాంతి, సౌకర్యములను కలిగించుటకు ప్రయత్నించవలెను. అన్ని విభాగాల అధికారులకు నేను తెల్పునదేమనగా, అధికారులు మృదుత్వమును కల్గియున్నచో, వారి ప్రవర్తనలు మంచిగా ఉన్నచో, వారిలో ఓర్పు, సహనం ఉన్నచో, ఎవరైనా కోపగించినను తట్టుకొను సామర్థ్యం వారిలో ఉన్నచో వారి ఉపాధికారులు, సహాయకులు కూడ అట్టి ప్రవర్తనలనే అనుసరించెదరు, అతిథుల పట్ల ప్రదర్శించెదరు. ఉన్నతమైన ఆతిథ్య ఆదర్శమును నెలకొల్పుదురు. కాని అధికారుల ముఖంలో హేవగింపు, మాటలలో కఠినత్వం, పూర్తి శ్రద్ధతో విషయమును వినకపోవడం, సహనం కోల్పోవడం వంటి లక్షణాలు ఉన్నచో వారి ఉపాధికారులు, సహాయకులు కూడ అదే విధానమును అనుసరించెదరు. కావున ఆతిథ్య ప్రామాణికమును స్థాపించుటకు అన్ని విభాగాల అధికారులు తమ స్థితిని పరీక్షించుకోవలెను. నిరాండంబరత, వినమ్రతను ఉన్నత స్థాయికి చేర్చుటకు ప్రయత్నించవలెను.

నేను ముందుగా తెల్పినట్లు కేవలం ఒకటి రెండు విభాగాలే ఆతిథ్య శాఖ పరిదిలోకి వచ్చునని భావించకూడదు. జల్సా సాలానకు చెందిన ప్రతి విభాగము ఆతిథ్య శాఖ పరిదిలోకే వచ్చును. అవి విడిది ఏర్పాట్లు చేయునదే అయినను, వంటలు వండునది, వంటలు వడ్డించునది, రవాణ శాఖకు చెందినదే అయినను, పరిసరాల పరిశుభ్రతకు చెందిన శాఖయే అయినను, డాక్టర్స్ మరియు పారమెడికల్‌కు సంబంధించిన ఆరోగ్య పరిరక్షణ శాకయే అయినను, దిశా నిర్దేశాలను సూచించే బాధ్యతలు నిర్వహించే యువకుల శాఖయే అయినను, సెక్యూరిటికి చెందిన శాఖయే అయినను, ఇతరులకు చెందిన శాఖయే అయినను ప్రతి శాఖ తమ తమ బాధ్యతల దృష్ట్య ఆతిథ్య శాఖ పరిదిలోకే వచ్చును.

సామూహిక నివాసాలలో గాని, టెంట్లలోగాని స్త్రీలకు, పిల్లలకు కావలసిన పరుపుల ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపవలెనని నివాస బాధ్యతలను నిర్వహించు శాఖ వారు గుర్తుంచుకోవాలి. వాస్తవానికి ఇది వేసవి కాలవే అయినను, రాత్రి పూట వాతవరణము అకస్మాత్తుగా చల్లబడిపోవును. జల్సా నిర్వహించబడే హదీఖతుల్ మహ్దీ ప్రాంతములో ఇన్షా అల్లాహ్ లండన్ కంటే 4 నుండి 5 డిగ్రీల టెంపరేచర్ తక్కువగానే ఉండును. కావున తమ వెంట దుప్పట్లు తెచ్చుకునే వారు, టెంట్లను వెంట తెచ్చుకునే వారు రాత్రి వేళలో చలిని తట్టుకొనుటకు వీలుగా ఉండే దుప్పట్లును, ఇతర సామాగ్రిని వెంట తెచ్చుకోవాలని తప్పకుండా గుర్తుంచుకోవాలి. గత సంవత్సరము పిల్లలు గల వారు చలికి తీవ్ర ఇబ్బంది పడిన విషయమును మనము గమనించవచ్చును. అదే విధముగా భోజనము వడ్డించేవారికి అతిథులతో ప్రత్యక్ష అనుబంధము ఉండును. కావున భోజనము ప్లేటులో వడ్డించేటప్పుడు అతిథి అభిరుచిని కూడ దృష్టియందుంచుకోవాలని నేను ఎల్లప్పుడు గుర్తు చేస్తుంటాను. ఇందులో చాలా కష్టాలు, ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అయినను సాధ్యమైనంత వరకు ప్రయత్నించవలెను. ఒకవేళ తప్పనిసరి పరిస్థితులు ఎదురైనప్పుడు వారికి కఠినముగా సమాధానము ఇచ్చుటకు బదులు ఓర్పుతో సమాధానము ఇవ్వగలరు. ఫలితముగా ఇతరుల మనోభావాలు కూడ దెబ్బతినకుండా ఉంటాయి.

ఈ సంవత్సరము జల్సా సాలనలో భోజనం కోసం ఏర్పాట్లు చేసే పల్లెములను కూడ మార్చడం జరిగింది. గతంలో ఉపయోగించిన పల్లెములలో వేడి వేడి భోజనమును వడ్డించినచో పల్లెములో గల రసాయనాలు కరిగి భోజనములో కలుస్తున్న విషయమును మన వారు గుర్తించిరి. మన భోజనము చాలా వేడి వేడిగా ఉంటుంది. కావున ఈ సంవత్సరము జల్సా నిర్వాహణ అధికారి సూచన ప్రాయముగా మార్చిన ఆ పల్లెములను కూడ నాకు చూపినారు, అవి కాగితపు పల్లెములు. అందుకే భోజనము వడ్డించే వారు ఈ విషయంలో చాలా జాగ్రత వహించాలి. ఒకవేళ చాలా పల్చగా ఉన్నచో ఒకటికి బదులు రెండింటిని కలిపి ఉపయోగించుకోవచ్చును. ఈ విషయంలో భోజనం వడ్డించే వారికి మరొక సారి జల్సా నిర్వహాణ అధికారి నుండి ప్రత్యేక సూచనలు అందినచో ఫలితముండును.

ప్రో॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఇదే విధముగా రవాణ వ్యవస్థను కూడ ఎంతో ముఖ్యమైన వ్యవస్థగా చెప్పుకోవచ్చును. ఈ సారి పార్కింగ్ చాలా దూరముగా ఏర్పాటు చేసినందున అతిథుల సౌకర్యార్థం మినీ బస్సుల ఏర్పాట్లు చేసారు. కావున వాటిని కూడ జల్సా సమయంను దృష్టిలో ఉంచుకొని నడుపవలెను. ఫలితముగా అతిథులు నిర్ణీత సమయములో జల్సా ప్రాంగణమునకు చేరుకొందురు. ఈ సంవత్సరము పార్కింగ్ వ్యవస్థ దూరంలో ఉంటుందనే విషయమును కారులో జల్సాకు వచ్చేవారు అతిథులు కూడ గుర్తుంచుకోవాలి. బహుశా జల్సా ప్రాంగణము నుండి చాలా దూరంలో పార్కింగ్ చేయవలసి వచ్చును. కావున సమయాను కూలముగా బయలు దేరుటకు ప్రయత్నించాలి. అదే విధముగా ఇతర శాఖల వారు తమ సేవకులకు పని చేయు విధానములో తగిన శిక్షణ నిస్తూ అతిథులకు మెరుగైనా సేవలందించుటకు ప్రయత్నించాలి.

నేటి ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా సేవకులు, సెక్యూరిటి సిబ్బంది గతము కన్న ఎక్కువ జాగ్రత చర్యలు చేపట్టుచూ తమ విధులను నిర్వర్తించాలి. విధి నిర్వాహణతో పాటు అథితుల గౌరవ మర్యాదలకు, మనోభావాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడాలి. గుర్తింపు కార్డులను పరిశీలించు విషయంలో మరియు చెకింగ్, స్కానింగ్ మొ॥ వాటి విషయములో మొదటి రోజు నుండి చివరి రోజు వరకు పూర్తి శ్రద్ధతో విధులు నిర్వహించాలి. పూర్తి శ్రద్ధతో పర్యవేక్షించాలి. ఒక వ్యక్తి బయటికి వెళ్లి తిరిగి లోనికి వచ్చిన ప్రతి సారి అతన్ని చేక్ చేయాలి. అనుమానంతో చెకింగ్ చేస్తున్నట్లుగా లేదా వారితో అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లుగా వారికి ఏ మాత్రం అనుమానం రాకుండా తమ విధులను నిర్వహించాలని సేవకులు గుర్తుంచుకోవాలి.

మొత్తానికి ఈ జల్సా ఏర్పాట్లన్నియు తాత్కాలికముగా చేయడం జరుగుతుంది. ఈ తాత్కాలిక ఏర్పాట్ల వలన నిర్వాహణలో తప్పకుండా కొన్ని లోటుపాట్లు చోటు చేసుకుంటాయనే విషయము నాకు కూడ తెలుసు. కొన్ని సందర్భాలలో శాశ్వత ఏర్పాట్లలో కూడ కొన్ని లోటు పాట్లు చోటు చేసుకుంటాయి. కాని మనము సాధ్యమైనంత వరకు మన శక్తి సామార్థ్యములన్నింటిని కూడగట్టుకొని మన వద్ద ఉన్న వనరులను ఉపయోగిస్తూ అతిథులకు మెరుగైన సేవలందించుటకు కావలసిన ప్రయత్నములన్నింటిని చేసి చూపాలి.

జల్సా సాలానాలో పాల్గొను ప్రతి వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథియే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథి అయినందున ప్రతి అతిథిని ప్రత్యేకమైన అతిథిగా భావించవలెను. వారికి శ్రద్ధతో అతిథి మర్యాదలు అందించవలెను. జల్సా సాలాన పనులను పర్యవేక్షించుటకు ఒక పర్యవేక్షణ శాఖను కూడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. వారు వివిధ శాఖల పని తీరును పర్యవేక్షిస్తుంటారు. ఈ శాఖలో పనిచేయు సేవకులు వివిధ శాఖలలో గల లోపాలను, పొరపాట్లను నివేధిక రూపంలో వారి అధికారి ద్వారా జల్సా సాలాన నిర్వాహణ అధికారి దృష్టికి తీసుకవస్తారు. కాని ప్రతి శాఖకు చెందిన అధికారి తమ శాఖలో గల లోపాలను, పొరపాట్లను నోట్ చేసుకునేందుకు తమ సేవకులలో ఒకరిద్దరికి బాధ్యతలు అప్పగించాలి. . వారు తమ విభాగ లోపములను పరిశీలించి సాయత్రం తమ అధికారికి నివేదిక సమర్పించవలెను. తద్వారా ఈ జల్సా నిర్వాహణలో మరియు వచ్చే సంవత్సరం నిర్వహించే జల్సాలో కూడ ఏర్పడే లోపాలను, తప్పిదాలను సవరించి శ్రేష్ఠమైన ప్రమాణికాలతో జల్సా నిర్వహించుటకు సహకారము లభించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్టి పరిశీలన వైపు శ్రద్ధను కనబర్చుతూ ఒక సందర్భమున ఇట్లనిరి: సత్ర (లంగర్ ఖానా) నిర్వహకుడు అతిథుల సౌకర్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించవలెను. కాని అతడు ఒక్కడే అయినందున అతనికి అన్ని విషయములు గుర్తుండవు. కొన్ని విషయాలు మరచిపోవును. అందుకే ఇతర ఉద్యోగులు వాటిని గుర్తు చేస్తుండాలి. (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 220) కావున లోపాలను గుర్తుచేయుటకు అధికారులు స్వయముగా మరొకరిని నియమించుట ఉత్తమ పద్ధతి. ఎక్కడెక్కడ లోపాలు ఉన్నవో వారు పరిశీలించెదరు.

ధనికులు, పేదలకు సమానంగా ఆతిథ్యము అందించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిన్న చిన్న విషయాలలో కూడ మనకు మార్గదర్శము చేసిరి. ఆతిథ్య నిర్వాహణలో గల అతి సూక్ష్మ అంశాలను కూడ వారు (అ) మనకు వివరించిరి. కావున ఒక సందర్భములో వారు (అ) ఇట్లు తెల్పిరి. " క్రొత్త వ్యక్తులు, పరిసరాల గూర్చి అవగాహన లేనివారు" అనగా ఏ ఏ ఏర్పాట్లు ఎక్కడ ఉన్నవో తెలియని నూతన అతిథులు కూడ జాల్సాలో పాల్గొందురు. కావున ఈ జల్సాలో పాల్గొనుటకు కూడ ఇతర దేశాల నుండి కొందరు అతిథులు మొదటి సారిగా ఇక్కడికి వచ్చెదరు. మరల ఇట్లనిరి, " కావున వారి అవసరాలన్నింటిని గుర్తించి వారికి సౌకర్యములను కల్పించు మన బాధ్యత. కొన్ని సార్లు కొందరికి మరుగుదొడ్లు ఎక్కడున్నాయో కూడ తెలియదు. వారికి తీవ్ర ఇబ్బంది కలుగును. కనుక అథితుల అవసరాలను తీర్చుట చాలా మన ప్రథమ కర్తవ్యము. ఈ ఏర్పాట్లను చూసుకొనటకు నియమించిన సేవకులు ఎలాంటి పిర్యాధులు రాకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి. ఎందుకనగా సత్యాన్వేషణ కోసం వందలాది మంది త్రికర్ణ శుద్ధితో వేలాది కిలో మీటర్లు ప్రయాణము వస్తారు. "

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 220)

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇతరుల నుద్దేశించి కూడ మనకు బోధించిరి. అదే విధముగా అహ్మదీయులకు, అహ్మదీయేతరులకు కూడ వారు (అ) జల్సాలో పాల్గొనువారి ఆతిథ్య మర్యాదలను గూర్చి ఎన్నో సూచనలు చేస్తూ మనకు శ్రద్ధను కల్పించిరి. నేను ముందుగా తెల్పినట్లు ముస్లిమేతరులు, మీడియా వారు జల్సాలో మన నడవడికను ఎంతో క్షుణ్ణముగా పరిశీలిస్తారు. అందుకే ప్రతి శాఖలో పనిచేయు


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027



**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

సేవకులందరి వ్యవహార శైలి ఎంతో ఉన్నత ప్రామాణికము కల్గి ఉండవలెను.

మరో సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నా నడవడిక ప్రకారం అనుసారము వచ్చిన అతిథి కోపగించినను సహించవలెను. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 91. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కావున ఇతర జాతులకు చెందిన అతిథులైన, మన జమాఅత్‌కు చెందిన అతిథులైన ఒకవేళ వారు కోపగించినచో మనము సహనంను పాటించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆతిథ్యంను గూర్చి వివరించు వారు ఒక సంఘటనను గూర్చి ఇలా వివరించిరి. “గౌరవనీయులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వలె ఆతిథ్య విషయంలో జాగ్రత్తలు పాటించేవారు. ఏ అతిథికైన ( వారు అహ్మదీయులే కాని ఇతరులే కాని) కొంచం ఇబ్బంది కల్గినను వారు (అ) తట్టుకునే వారు కాదనే విషయం వారి సహవాసములో అధిక సమయము గడిపిన ప్రతి ఒక్కరికి భాగా తెలుసును. వినమ్రుల కొరకు వారి హృదయములో మిక్కిలి అభిమానం, అనురాగము కల్గేది.”


(మల్ఫూజాత్ సంపుటి: 7, పుట 101. ఎడిషన్ 1985, ప్రచరణ ఇంగ్లాండ్)

అహ్మదీయుల కోసం, స్వచ్ఛమైన వారి కోసం వారి (అ) హృధయంలో అధికముగా అభిమానం, అనురాగములు ఏర్పడేవి. కావున ఈ అభిమానం, అనురాగములను మనము జల్సాలో పాల్గొనే అతిథుల పట్ల కూడ అధికముగా చూపించవలెను.

అతిథి ప్రాముఖ్యత, గౌరవమును గురించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశమిట్లు గలదు. వారు సల్లల్లాహు అలైహి వస్సల్లం ఇట్లనిరి. “అల్లాహ్‌ను, ప్రళయ దినమును విశ్వసించుటకు మూడు విషయములు అనివార్యము. మంచి విషయము మాట్లాడుము లేదా మౌనము పాటించుము. తమ పొరుగు వారిని గౌరవించుము. మూడవదేమనగా తమ అతిథిని గౌరవించుము.” ( సహీ ముస్లిం కితాబుల్ ఈమాన్, బాబ్ అల్ హస్స్ అలల్ ఇక్రామ్ అల్ జార్ వల్ జైఫు...హదీస్ 173) అతిథి మర్యాద కూడ అల్లాహ్, ప్రళయ దినమున విశ్వసించు నిబంధనలలో ఒక నిబంధన. వాటితో పాటు ఇంకా అనేక నిబంధనలు గలవు. ఒక విశ్వాసి ఉన్నత విశ్వాస ప్రామాణికమునకు ఆతిథ్యము కూడ ఒక నిబంధన అని మనము తెల్పవచ్చును.

ఆతిథ్య విషయంలో నేను మీకు చెప్పదలచిన మరో విషయమేమనగా అతిథుల ధార్మిక స్థితిని మెరుగు పర్చు విషయంలో, వారికి శిక్షణనిచ్చు విషయంలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకముగా దృష్టిని సారించేవారు. ఒక హదీసు కథనములో ఇట్లు గలదు. వచ్చిన అతిథులకు వారు భోజనము వడ్డించిన తరువాత అతిథుల కోరిక మేరకు మస్జీదులో నిద్రించుటకు పంపేవారు. అనంతరం ఉదయం ఫజర్ నమాజు కొరకు అందరిని నిద్రలేపేవారు. ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ , సంపుటి 5, పుట 351-352, హదీస్ 15628) ఈ ఉద్దేశంతోనే జల్సా సమయంలో అతిథిలను ఫజర్ నమాజ్ మరియు తహాజ్జుద్ నమాజ్‌ల కోసం నిద్రలేపుటకై శిక్షణ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. కాని వారు ప్రేమతో, అభిమానంతో నిద్రలేపుటకు ప్రయత్నించాలి. మొత్తానికి అతిథులను గూర్చి ఈ విషయాలను నేను మీకు చెప్పదలచితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతిథులకు ఉత్తమోత్తమ రీతిలో సేవలందించుగకు సేవకులందరిని అల్లాహ్ తాలా అనుగ్రహించు గాక! (ఆమీన్).

జుమా నమాజ్ తరువాత నేను ఇద్దరు వ్యక్తుల పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను. మొదటి వ్యక్తి గౌ,, సయ్యద్ ముహమ్మద్ అహ్మద్ తండ్రి హజ్రత్ డా,, మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ రజియల్లాహు అన్హు గారు, వీరు 13 జూలై 2017న సుమారు 92 సం,,ల వయసులో లాహూర్‌లో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు డా॥ మీరు ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) గారి ప్రధమ పుత్రులు, ఈ విధముగా హజ్రత్ ఉమ్మూల్ మూమినీన్, అమ్మాజాన్ గారు వీరికి మేనత్త అవుతుంది. వీరి వివాహం హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (ర) గారి చిన్న కుమార్తెతో జరిగినది. ఈ విధముగా వీరు వారి కుటుంబములో అందరి కన్న చిన్న అల్లుడైనారు. హజ్రత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) గారు రెండు పెళ్ళిల్లు చేసుకొనిరి. 1906వ సంవత్సరములో డా॥ గారు హజ్రత్ షౌకత్ సుల్తాన్ గారిని మొదట వివాహం చేసుకొనిరి. కాని వారికి సంతానం లేకుండెను. అందుకని డా॥ గారు 1917 సం॥లో హజ్రత్ మిర్జా ముహమ్మద్ షఫీ దిల్లి, ముహాసిబ్ సదర్ అంజుమన్ అహ్మదియ్య గారి కుమార్తె అమ్‌తుల్ లతీఫ్ భేగం గారితో జరిగినది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారికి ముగ్గురు కుమారులు, ఏడుగురు కుమార్తెలు కల్గిరి. (సేకరణ: హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) సేకరులు, సయ్యద్ హమీదుల్లా నుస్రత్ పాషా పుట 94, రెండవ ప్రచురణ, 2009). మీర్ ముహమ్మద్ అహ్మద్ గారు 1939వ సం॥లో ఖాదియాన్ నుండి 10వ తరగతి ఉత్తీర్ణులైనారు. ఆ తరువాత లాహోర్ ప్రభుత్వ కళాశాల నుండి బి.ఎస్ .సి పరీక్ష కూడ వ్రాసిరి. ఆ తరువాత 1943లో రాయల్ ఇండియన్ ఏయిర్ ఫోర్స్‌లో ఫైలెట్ కేడిట్‌గా నియమితులైరి. ఆ తరువాత వీరు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి కుమార్తె అమ్‌తుల్ లతీఫ్ గారిని వివాహ మాడగా, వీరికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కల్గెను. వారి ఒక కుమారుడు హాషిం అక్బర్ గారు హార్ట్‌లే పూల్ జమాఅత్‌కు అధ్యక్షులు. వీరి కుమార్తె డా॥ ఆయిషా కూడ అమెరికాలో ఉంటూ జమాఅత్‌కు సేవలందిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధంను గూర్చిన విషయాలను గూర్చి వీరు స్వయముగా కొన్ని రచనలు కూడ చేశారు. 1943లో ఫైలెట్ కేడిట్ భర్తి చేయడం ప్రారంభించగా వీరు ఆ ప్రపంచ యుద్ధంలో ఫైటర్ ఫైలెట్‌గా బ్రిటిష్ ప్రభుత్వం నుండి పాల్గొనిరి. యుద్ధ సమయంలో వారి విమానాన్ని బర్మ ఫ్రాంట్‌పై అత్యవసరముగా దించడం జరిగింది. విమానం నాశమైపోయిన కూడ వీరు మాత్రం అద్భుతముగా సురక్షితముగా బయటపడిరి. ఆ తరువాత 1947లో వీరి నియామకం సివిల్ ఏవి ఏషెన్‌లో జరిగింది. ఇండిమన్ ఏషియన్ ఏయిర్ బేస్‌లో కూడ వీరు ఫ్లైయింగ్ విధులను నిర్వర్తించిరి. 1947లో పరిస్థితులు చాలా భయంకరముగా మారినవి. హజ్రత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) గారు కూడ 1947లో నే పరమపదించిరి. కాని పరిస్థితుల కారణంగా వీరు తమ తండ్రి జనాజలో కూడ పాల్గొనలేక పోయిరి. రెండు రోజుల తరువాత వీరు ఖాదియాన్ చేరుకునిరి.






జమాఅత్ చరిత్రలో వారి సేవల అనుబంధపు చిట్టా ఇలా గలదు. వీరు ఏయిర్ ఫోర్స్‌లో ఉండగా దేశ విభజన జరిగింది. ఆ సమయంలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) గారి సూచన మేరకు జమాఅత్ రెండు విమానాలను కొనుగోలు చేసింది. పైలెట్ కావలసి యుండెను. ఈ విషయంను స్వయముగా వీరే ఇలా తెల్పిరి: ఒకరోజు బషీర్ అహ్మద్ గారు వీరికి "నీవు వెంటనే రాగలవు " అని సందేశమును పంపిరి. ఫలితముగా వీరు వెంటనే ఖాదియాన్ చేరుకొనిరి. వీరు వచ్చిన తరువాత ఆ సమయంలో మజ్లిస్ ఖుద్ధాముల్ అహ్మదియ్య ఉపశాఖకు జాతియ్య అధ్యక్షులుగా ఉన్నా హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ మూడవ ఖలీఫా రహ్మతుల్లా గారిని ఆ విమానాలకు ఇంచార్జ్‌గా నియమించిగా వీరు వారి అదేశానుసారం సేవలదించుటకు తీర్మానించబడినది. మొత్తానికి వీరు చాలా సామాగ్రిని పాకిస్తాన్‌కు చేర్చిరి.

ఒక ఆసక్తి కరమైన, చారిత్ర కరమైన విషయమును గూర్చి వీరు ఇలా వ్రాసిరి. ఒక రోజు ఉదయం రెండవ ఖలీఫా గారు నన్ను కసరే ఖిలాఫత్ భవనం వద్దకు పిలిచిరి. ఈ రోజు నేను నీకు చాలా విలువైన వస్తువును ఇస్తున్నాను, నీవు దీనిని లాహోర్‌కు తీసుకవెళ్ళి షేక్ బషీర్ అహ్మద్ గారికి అందించాలి. నేను నీకు తెల్పినట్లుగానే ఈ వస్తువు ప్రాముఖ్యతను గూర్చి నా పదాలలోనే వారికి తెలియజేయుము. అంతేగాకా వారు ఈ వస్తువును పొందినట్లు కూడ ఒక రసీద్‌ను తీసుకరాగలవు. ఈ విషయమును మీర్ గారు ఇలా తెల్పిరి.ఆ సమయంలో నా మేథస్సు ఇంకా పిల్లల తత్వంతోనే ఉండేది. అందుకే బహుశా హుజూర్ జమాఅత్‌కు చెందిన సంపద, వైజ్ర వైదుర్యాలు మొ॥నవి నాకు ఇస్తూన్నారు నేను వాటిని చాలా జాగ్రతగా లాహోర్‌కు చేర్చవలసి ఉన్నదని ఆలోచించాను. కాని కొంత సమయానికే హుజూర్ గారు నిలబడి దుమ్ము దూలితో కూడిన ఒక ప్రయాణ సంచిని తీసుకవచ్చి నాచేతికి ఇచ్చిరి. బ్యాగ్ పాతది, అందుకే దాని జిప్ కూగ పని చేయడం లేదు. బ్యాగ్ మొత్తం కాగితాలతో నిండియుండెను. వారు ఆ బ్యాగ్‌ను నా ముందు పెట్టుచూ ఇది నేను రాసిన పవిత్ర ఖుర్ఆన్ గ్రంథపు విశ్లేషణ. ఈ విశ్లేషణ కొంత వరకు ప్రచురణ జరిగింది. మరి కొంత భాగము ప్రచురణకు సిద్ధముగా ఉన్నది. అయినా కూడ ఇంకా చాలా వరకు ఖుర్ఆన్ విశ్లేషణ వ్రాయవలసి యుంది. ఈ విశ్లేషన చేయడం కూడ నా జీవితం ముఖ్యోద్ధేశములోని ఒక భాగము. అందుకే నా అలవాటు ప్రకారం రాత్రి వేళలో, పగలు, పని చేస్తూనప్పుడు, ఖాళిగా కూర్చున్నప్పుడు, నడుస్తున్నప్పుడు మొత్తానికి ఎప్పుడు అవకాశం లభించిన అప్పుడు ఖుర్ఆన్ యొక్క సూక్తుల విశ్లేషణ చేస్తుంటాను. ఆ విధముగా విశ్లేషణ వ్రాసిన కాగితాలను ఈ బ్యాగ్‌లో భద్రపరుస్తుంటాను. అవసరము ఉన్నప్పుడు వీటిని చూసి మరల సరి చూసుకుంటాను. నేను వ్రాసిన విశ్లేషణలు క్రమముగా ఉన్నాయని నేను చెప్పడం లేదు. కాని నాకు ఇది ఎంతో విలువైన సంపద. మరల మీరు గారు ఇట్లు తెల్పిరి. మొత్తానికి నేను హుజూర్ గారి నుండి ఆ బ్యాగ్‌ను తీసుకున్నాను. దానిని ఎంతో జాగ్రతగా విమాన సహాయముతో లాహోర్‌కు చేర్చినాను. అక్కడికి చేరుకోగానే విమానశ్రయం నుండి ఫోన్ చేయగా షేక్ బషీర్ అహ్మద్ గారు వచ్చిరి. వారికి ఈ బ్యాగ్‌ను అందించి, వారి నుండి బ్యాగ్ ముట్టినట్లుగా రసీద్ తీసుకున్నాను. ఇది చాలా పెద్ద సంఘటణ. ఇది చరిత్రతో కూడిన సంఘటణ. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారి విశ్లేషణలతో కూడిన కాగితాలను మొత్తానికి వీరు తీసుకొచ్చారు. ఈ విషయంలో రెండవ ఖలీఫా గారు వారికి ప్రత్యేకముగా నచ్చజెప్పిరి. ఆ తరువాత 1950వ సం॥లో మరల వీరిని ఏయిర్ ఫోర్స్‌లో ఉద్యోగం చేసుకొనుటకు అనుమతినిచ్చిరి. 1965 వరకు వీరు ఏయిర్ ఫోర్స్‌లో ఉద్యోగం చేశారు. చివరికి వారు వింగ్ ఎయిర్ కమాండర్ స్థాయి వరకు పదోన్నతి పొందిరి. ఆ సమయంలో వారు మరి కొన్ని కోర్సులను కూడ చేసిరి. ఇంగ్లాండ్‌లో కూడ కోర్సు పూర్తి చేసిరి. 1960 నుండి 63 వరకు కోయిటాలో ఆర్మి కమాండ్ అండ్ స్టాఫ్ కాలేజిలో ఇన్సిఫెక్టర్‌గా కూడ పని చేసిరి. వార్ ప్లానింగ్‌కు కూడ ఇంచార్జ్‌గా పని చేసిరి. 1953లో ఆకాశ విన్యాసాల కోర్సు చేయుటకు వీరు ఇక్కడ లండన్‌కు చేరుకొనిరి. ఆ సమయంలో ఇక్కడ చౌద్రి జహూర్ గారు మిష్నరి ఇంచార్జ్‌గా ఉండేవారు. ఈ విషయమును గూర్చి వారే స్వయముగా ఇట్లు తెల్పిరి: నేను నా కోర్సును పూర్తి చేసుకొని వస్తున్న సమయంలో లండన్ మిష్నరి ఇంచార్జ్‌గా జహూర్ గారు ఉండేవారు. వారి వద్దకు నేను వస్తూ పోతూ ఉండేవాడిని. అంతేగాకా బాజ్వా గారి వలన నేను కర్నల్ డగ్లస్ గారిని కలుసుకో గలిగాను. బాజ్వా గారే నన్ను వారికి పరిచయం చేసిరి. నేను కర్నల్ డగ్లస్ గారిని కలుసుకున్న సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిపై మోపిన నేరారోపణను గూర్చి అడిగి తెలుసుకున్నాను. అందుకు కర్నల్ గారు ఇట్లు సమాధానం ఇచ్చిరి. ఆ సమయంలో నేను గుర్దాస్ పూర్‌లో డిప్టి కమీష్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. ఈ హత్యా నేరారోపణ వ్యాస్యము నా వద్దకు రాక ముందు కొన్ని సంవత్సారాల ముందు జరిగిన ఒక సంఘటణను గూర్చి నీకు తెలుపెదను శ్రద్ధగా ఆలకించుమనిరి. ఆ రోజులలో నేను బటాల మండలానికి అసిస్టేంట్ కమిష్నర్‌గా కూడ సేవలందిస్తున్నాను. ఒకరోజు నేను అమృతసర్ నుండి బటాలకు రైలులో వస్తున్నాను. కర్నల్ డగ్లస్ వీరికి ఈ విషయంను గూర్చి చెప్పిరి. ( ఇది కూడ ఒక చారిత్రాత్మక మైన సంఘటణయే) చివరి బోగిలోని ప్రథమ శ్రేణి లో కూర్చున్నాను. అమృతసర్ నుండి నేను ప్రయాణం ప్రారంభించిన కొద్ది సేపటికే మీతో మాట్లాడే పని ఉన్నది. కావున నేను బటాలా స్టేషన్‌లో మిమ్ము కలుస్తానని గుర్దాస్‌పూర్ అసిస్టేంట్ కమిష్నర్ నుండి సందేశం అందినది. రైలు బటాలా చేరుకున్న సమయంలో అసిస్టేంట్ కమిష్నర్ గారు నా వద్దకు చేరుకోలేదు. బహుశా నన్ను వారు రైలు యొక్క ముందు భాగపు ప్రథమ శ్రేణిలో అన్వేషిస్తున్నారనే భావనతో నేను బోగి నుండి బయటకు వచ్చి పల్లే ప్రజల మధ్య నుండి తొందర తొందరగా రైలు ముందు భాగం వైపునకు నడవడం ప్రారంభించాను. నేను ప్లాట్ ఫారం రెండు భాగాలు పూర్తి చేసి మూడవ భాగం ముందుకు నడవడం ప్రారంభించగానే ఒక వ్యక్తి తన చూపును క్రిందికి మళ్లించుకొని నాకు ఎదురుగా వస్తున్నాడు. అతని ముఖంలో ఎంతో ప్రకాశవంతమైన తేజస్సు గలదు. అతని ముఖంలో గల తేజస్సు వలన నా కళ్ళు, మనస్సు రెండు ఆశ్చర్యమునకు లోనై ఆకర్షితమైనవి. అతడికి ప్రపంచమును గూర్చి ఎలాంటి ఆవేదన లేదు. నెమ్మది నెమ్మదిగా నడుస్తూ వస్తున్నాడు. అంతటి తేజోవంతమైన ఆ ముఖము నుండి నా చూపును నేను త్రిప్పుకోలేక పోవుచుంటిని. కావున నేను కొట్టుకుంటున్న కళ్ళతో అదే విధముగా చూస్తూ ఉండిపోయా. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరో వైపు వెళ్ళుచుండిరి. డగ్లస్ గారు మరోవైపు వెళ్ళు చుండిరి. డగ్లస్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వీక్షించుటకు తన ముఖమును పూర్తిగా వారి వైపు త్రిప్పి, అతను వెళ్ళ వలసిన వైపుకు వెనుకడుగులు వేస్తూ వెళ్ళుచుండిరి. ఆ విధముగా వారు మసీహ్ మౌవూద్‌ను తనివితీరా చూడాలనుకున్నారు. ఇంతలోనే అక్కడి అసిస్టేంట్ స్టేషన్ మాస్టర్ చేతిలో జెండా తీసుకొని వచ్చుచుండిరి. కాని అతడు నన్ను చూడలేదు. అందుకే మేము ఒకరికొరము తగిలాము. ఫలితముగా అతడు క్రింద పడిపోయెను. వాస్తవానికి పొరపాటు నాది. కాని అప్పుడు ప్రభుత్వం ఆంగ్లేయిలది. కావున ఆ ఇండిన్ అసిస్టేంట్ స్టేషన్ మాస్టర్ నన్ను క్షమాపణలు కోరుచుండెను. అందుకు నేను ఇందులో నీ తప్పు ఏమి లేదు . తప్పు అంతయు నాదేనని సర్ది చెప్పాను. నేను అతనితో ముందుకు వెళ్ళుచున్న ఆ వ్యక్తి ఎవరని ప్రశ్నించాను. అందుకు ఆ స్టేషన్ మాస్టర్ నీకు వీరు ఎవరో మీకు తెలియదా? అని నన్ను తిరిగి ప్రశ్నించి, వీరు ఖాదియాన్ కు చెందిన మిర్జా గారు. అప్పటికే నేను భావోద్వేకములకు లోనైనాను. అంతటి తేజోవంతమైన ఆ ముఖమును నా జీవితంలో నేను ఎప్పుడు చూడలేదు. ఆ తేజస్సు ప్రభావం నాపై చాలా కాలం వరకు ఉన్నది. ఆ తరువాత కాలంలో నేను ఆ ముఖమును మరచిపోయాను.

మరల కర్నల్ డగ్లస్ గారిట్లు తెల్పిరి: ఆ తరువాత నేను

న్యాయమూర్తిగా పదోన్నతిపై వచ్చాను. ఇంతలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఫైల్ నావద్దకు వచ్చింది. ఫైలును చూసినచో సంపూర్ణముగా ఉంది. వారిపై మోపిన హత్యా నేరము ఒక ప్రణాళిక ప్రకారం మోపబడినది. అందులో ఎలాంటి లోపము కనిపించడం లేదు. దోషిని తప్పకుండా శిక్షించాలి. కాని దోషి ఖాదియాన్‌కు చెందిన మిర్జా గులాం అహ్మద్ గారు అని పేరు చదవగానే నేను కంపించిపోయాను. చాలా కాలం నాటి ఆ జ్ఞాపకాలు నాకు గుర్తుకొచ్చాయి. కొన్ని సంవత్సారాల క్రితం బటాలలో నేను చూసిన ఆ తేజోవంతమైన ముఖము గల వ్యక్తి ఇలాంటి పని చేసాడు అని నమ్ముటకు నా మనస్సు ఏ మాత్రం అంగీకరించడం లేదు. నేను చాలా ఆందోళనకు గురి అయ్యాను. ఎన్నో సార్లు ఆ ఫైల్‌లో లోపాలను వెతికాను కాని ఫలితము లేకుండెను. ఆ ఆందోళనలోనే నేను ఆ ఆంగ్లేయ డి. ఎస్.పిని నా వద్దకు పిలిపించుకున్నాను. తద్వారా ఆ కేసుకు సంబంధించిన కొన్ని పూర్వా పరాలను చర్చించుకోవచ్చని భావించాను. డి. ఎస్.పి రాగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ పై హత్యా ఆరోపణ మోపిన వ్యక్తి అనగా హత్య చేయుటకు తనను పంపినట్లు సాక్ష్యం చెప్పిన అబ్దుల్ హమీద్ ప్రస్థుతం పోలీసుల ఆధీనంలో ఉన్నాడా? లేకా చర్చిలో ఉన్నాడా? అని ప్రశ్నించాను. ఆ ప్రశ్నకు ఆ ఆంగ్లేయ డి. ఎస్.పి భయపడి, ఎందుకనగా అబ్దుల్ హమీద్‌ను పోలీసులు తమ కస్టడిలో ఉంచుకోకుండా వదిలి వేయడంతో అతడు చర్చిలో ఉన్నాడు. కావున వారు తన తప్పిదమును తెలుసుకొని నేను ఇప్పుడే వాస్తను అని చెప్పి పరుగెత్తుకుంటూ వెళ్ళాడు. కొంత సమయం తరువాత ఆ ఆంగ్లేయ డి. ఎస్.పి వచ్చి మాతో పొరపాటు జరిగింది. మేము అబ్దుల్ హమీద్‌ను చర్చి వద్ద వదిలి వేసాము. కాని ఇప్పుడు మేము మా కస్టడిలోకి తీసుకున్నాము. అందుకు అతడు ఇదంతయు ఒక కల్పితమైన ఆరోపణ అని, కేవలం చర్చి నుండి డబ్బులు పొందుటకే నేను అలా సాక్ష్యమిచ్చానని అంగీకరించాడని సమాధానం ఇచ్చెను. ఆ విధముగా వ్యాజ్యము కొనసాగింది. సాక్ష్యలన్నింటిని విన్న తరువాత మిర్జా గారిని ఎంతో గౌరవముగా సాగనంపాము అని కర్నల్ గారు తెల్పిరి. తీర్మాణం వినిపించిన తరువాత నేను ఒకవేళ మీరు కొరుకున్నచో మీపై నేరారోపణ చేసిన వారిపై నష్టపరిహారపు వ్యాజ్యము వేయవచ్చని మిర్జా గారికి తెలుపగా, నా వ్యాజ్యము అల్లాహ్ తాలా వద్ద గలదు. నాకు ఎలాంటి నష్ట పరిహారము అవసరం లేదని సమాధానం ఇచ్చిరినిరి.

(సేకరణ: అల్ ఫజల్, తేది 26, ఆగష్టు 2010. పుట 3-5. తేది 27 ఆగష్టు 2010, పుట 3-4. తేది 30 ఆగష్టు 2010, పుట 5. తేది 18 మే 2009, పుట 3-4).

ఈ రెండు చారిత్రాత్మకమైన ఘటనలను వారు మనకు అందించిరి. ఒకటి హజ్రత్ ముస్లేహ్ మౌవూద& (ర) గారిది. మరొకటి కర్నల్ డగ్లస్ కథనము. ఈ సంఘటన గూర్చి ఎవరికి సరిగా తెలియదు. కాని దీని తరువాత విషయం మాత్రం అందరికి తెలుసు.

నేను తెల్పినట్లుగా వీరు హజ్రత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ గారి పెద్ద కుమారుడు. ఒక అనుచరుని కుమారుని కారణంగా ఖిలాఫత్ ఎన్నిక కమిటిలో కూడ సభ్యులుగా ఉండిరి. మూడవ, నాలుగవ, ఐదవ ఖలీఫా ఎన్నిక సమయంలో కూడ వీరు పాల్గొనిరి. ఎన్నిక సమయంలో కల్గినటు వంటి ఉద్రేకములు, భావాలను చూసినచో ఖిలాఫత్ అను అనుగ్రహం అల్లాహ్ నుండే అనుగ్రహించ బడుతుందని నేను సాక్ష్యమివ్వగలనని తెల్పిరి. ఎందుకనగా కొన్ని సమయాలలో మానవుడు ఒకటి ఆలోచించును. కాని అల్లాహ్ తాలా ఎవరిని ఖలీఫాగా నియమించ దలిచాడో అతడిపట్లే మనస్సులో ఆలోచనలు వచ్చును. చాలా పుణ్యాత్ములు, దుఆలు చేసేవారు. కాని నిషబ్ధముగా దుఆలు చేసేవారు. వారికి ఆఁ హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాలను గూర్చి వారి కూతురు ఇలా వ్రాసిరి. అల్లాహ్ తాలాతో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. అల్లాహ్ వైభమును ప్రతి రోజు అస్వాదించుటకు ప్రయత్నించుమని నన్ను కూడ ప్రోత్సహించేవారు. నామ మాత్రపు ఆరాధనలతో ఏలాంటి ప్రయోజనం ఉండదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రను చదువుచున్న సమయంలో వారి కన్నులలో కన్నీరు వచ్చేది. ఎంతో ప్రేమతో, అభిమానంతో హుజూర్ గారి జీవిత చరిత్రలోని ఘట్టాలను మాకు వినిపించేవారు. ప్రాపంచిక పనులు చేయు చున్నసమయంలో కూడ వారు ఎల్లప్పుడు దైవస్మరణను చేస్తుండేవారు. అది వారు ఈత కొట్టుచున్న సమయమే గాని, లేదా నడకకు వెళ్ళినప్పుడే గాని. తండ్రిగా కూడ వారు ఎంతో దయను చూపించేవారు. పిల్లలందరి పట్ల శ్రద్ధ చూపేవారు. పిల్లలకు నచ్చజెప్పేవారు. ఖిలాఫత్ పట్ల గల వారి అభిమానం కూడ ఎంతో దృడమైనది. ఖిలాఫత్ తరువాత కూడ నాతో ఎంతో మర్యాదగా ఉండేవారు. ఎంతో వినయ, విధేయతలను ప్రదర్శించేవారు. అల్లాహ్ తాలా వారికి ఉన్నత స్థాయిని అందించు గాకా!. వారిని మన్నించు గాకా!. వారి సంతానాన్ని కూడ వారి అడుగుజాడలో నడింపించు గాకా!. (ఆమీన్).

మరొకరు గౌ,, మహ్మూదహ్ బేగం భర్త చౌద్రి ముహమ్మద్ సాదిఖ్ భట్టి గారు. వీరు గౌ,, అస్ఘర్ అలి భట్టి నైజేరియా ముబల్లిఘ్ సిల్సిలహ్ గారి తల్లి. 16 జూలై తేదిన 73 సం,,ల వయసులో పరమపదించారు. వీరి వంశంలో అహ్మదియ్యత్ 1928వ సంవత్సరములో వ్యాపించింది. అప్పట్లో వారి తాతా గారు చౌద్రి సర్వర్ ఖాన్ గారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. వారి కుమారుడు ఇలా వ్రాసెను. వారు ఎంతో తక్కువ ఖర్చుతో, తమ కోరికలను అణుచుకొని జీవితం గడిపే వారు. వారు తమ జీవితమునంతయు ఎంతో సహనం, ఓర్పుతో దుఆలతో జీవితం గడిపినారు. ఖిలాఫత్ పట్ల ఎంతో అభిమానం గలదు. జమాఅత్ పనులలో ఎంతో ముందుండే వారు. ఎంతో సాధారణమైన జీవితమును గడిపేవారు. నమాజ్ మరియు పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల ఎంతో ఇష్టం ఉండేది. నమాజ్ తహజ్జుద్ క్రమం తప్పకుండా సల్పేవారు. వివాహం కన్న ముందు నుండే నేను తహజ్జుద్ నమాజ్ ప్రారంభించాను. బహుశా నేటి వరకు ఏదో ఒకటి రెండు కారణాల వలన ఒకటి రెండు సార్లు తప్పిపోవచ్చును అని కూడ తెల్పిరి. ఇంటి పనులు, ఉదయపు అల్ప హారం సిద్ధము చేసిన తరువాత ఇష్రాక్ నమాజ్ సల్పేవారు. వీరి భర్త 28 సంవత్సరాల వరకు జమాఅత్ సదర్‌గా సేవలందించిరి. ఆ కాలంలో వారి వద్దకు వచ్చి పోయే అతిథులకు కూడ చాలా మార్యదలు చేసేవారు. ఆర్థిక పరముగా ఉన్నతముగా లేకున్నను పేద వారికి చేయుతనిచ్చేవారు. ఏదేని సమస్య ఎదురైనచో వెంటనే నమాజ్ కోసం సిద్దమైయ్యేవారు. పేదరికం ఉన్నప్పటికి పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించిరి. పిల్లల చదువుల కోసం వారి ఆభరణాలను, జంతువులను కూడ అమ్మినారు. తనకు వారి సోదరుల, తండ్రి మరణపు బాధను కూడ అనుభవించ వలసి వచ్చినది. కాన ఏనాడు పిర్యాదు చేయలేదు. వారి ఇద్దరు మనమరాల్లు కూడ మరణించిరి. వీరు వస్సియ్యత్ కూడ చేసిరి. వీరు తమ గుర్తుగా తమ భర్తను, ఇద్దరు కుమార్తేలను, ఆరుగురు కుమారులను వడిచి వెళ్లిరి. వీరి కుమారుడు అస్గర్ అలి నైజిరియాలో మిష్నరి ఇంచార్జ్‌గా సేవలందిస్తున్నారు. ప్రచార కార్యక్రమములో ఉన్నందున వారు జనాజలో పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తాలా వీరికి కూడ ఉన్నత స్థాయిని చేకూర్చు గాకా!. వారి దుఆలను వారి సంతానానికి అందునట్లు చేయుగాకా! వారి సంతానాన్ని కూడ వారి అడుగుజాడలో నడిపించు గాకా! (ఆమీన్)

### 123వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము పొందుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

(2వ పేజి తరువాత చదువుము)

**అనువాదము:** ఒకవేళ మీరు వారితో ప్రయోజనము పొందినచో వారికి నిర్ణయించిన మెహర్‌ను తప్పక చెల్లించుము. ఈ మెహర్‌ను నిర్ణయించిన తరువాత ఇరువురు పరస్పరం ఒక అంగీకారంతో పెంచుకున్నను, తగ్గించుకున్నను మీకు ఎలాంటి పాపము అంటదు. అల్లాహ్ సర్వజ్ఞుడు, వివేకుడు.

మహిళల పూర్తి బాధ్యతలను పురుషులే చేపట్టాలని ఆదేశించి ఇస్లాం ధర్మము స్త్రీలపై మరొక ఉపకారం చేసినది. గృహ సంబంధ ఖర్చులుగాని, మరే ఇతర కుటుంబ ఖర్చులకు మహిళలను బాధ్యుతురాల్లను చేయలేదు. నేడు పశ్చిమ దేశాలలో మహిళలు కూడ తప్పక సంపాదించ వలసిన పరిస్థితి. దాని మూలముగా కుటుంబ వ్యవస్థ అంతయూ చిన్నా భిన్నమైనది. జీవితంలో మనశ్శాంతి, ప్రశాంతత కనుమరుగైనాయి. పిల్లల పెంపకం విషయంలో, వారి శిక్షణ విషయంలో చాలా పెద్ద సమస్య వచ్చిపడింది. కాని ఇస్లాం ఒక భార్యతో పిల్లల పెంపకం, వారి శిక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపమని ఆదేశించడం జరిగింది. అంతేగాకా భర్తకు సహకరిస్తూ, అతని సంపదనను కాపాడమని కోరడం జరిగింది. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. "**అర్రిజాలు ఖవ్వామూన అలన్నిసాయి బిమా ఫజ్జలల్లాహు బఅజహుం అలా బఅజిన్ వ బిమా అన్‌ఫకూ మిన్ అమ్‌వాలి హిమ్.**" (నిసా: 35) అనగా, పురుషులు మహిళల సంరక్షకులు, ఈ ప్రాధాన్యత వలన అల్లాహ్ తాలా కొందరిపై కొందరికి ఆధిపత్య మునిచ్చెను. తన ధనమును వారిపై ఖర్చు చేయుచున్నందున కూడ.

వివాహ సమయంలో పురుషుని అంగీకారముతో పాటు, మహిళల అంగీకారమును పరిగణలోకి తీసుకోవాలని సూచిస్తూ ఇస్లాం ధర్మము మరల మహిళలపై ఉపకారం చేసింది. కేవలం మహిళలను కాపాడుటకు, వారిని కష్టాల నుండి రక్షించుటకు మాత్రమే ఈ విధముగా ఆదేశించడమైనది. ఈ ఆదేశము ప్రకారము ఏ తండ్రి కూడ తన కూతురు అంగీకారము లేకుండా తనకు నచ్చిన చోట తన కూతురు వివాహం చేయలేదు. మొత్తానికి వివాహ విషయంలో ఏ తండ్రి కూడ తన కూతురుని బలవంతముగా ఒప్పించలేదు. అమ్మాయి కూడ తన తండ్రి అనుమతి లేకుండా తనకు ఇష్టము వచ్చిన చోట వివాహం చేసుకోలేదు. క్షుణ్ణముగా పరిశీలించినచో ఇస్లాం బోధనలు ఎంతటి వివేకంను కల్గి యున్నవో మనకు అర్థమవుతుంది. ఎంతో విజ్ఞతతో ఇస్లాం ధర్మము మహిళల హక్కులను కాపాడుతూ వచ్చింది. సుబ్ హానల్లాహ్.

జమాఅత్ అహ్మదియ్య రెండవ ఖలీఫా హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ గారు ఈ విధముగా తెల్పిరి: "ఏ మహిళ తన తల్లి దండ్రులు అనుమతి లేకుండా వివాహం చేసుకోరాదని చెప్పిన ఇస్లాం ధర్మ ఆదేశము తనలో ఎన్నో లాభాలను కల్గి ఉంది. కొందరు యువ మోసాగాళ్ళు తమ రూపు రేఖలు, పద్ధతులు, వేషాధరణతో సంపన్న కుటుంబాల అమ్మాయిలను ఆకర్షించి వివాహం చేసుకున్న ఉదాహరణలు యూరప్ వంటి సంపన్న దేశాలలో కొన్ని వేల సంఖ్యలో మనకు లభిస్తాయి. ఆ తరువాత కాలంలో వాటి దుష్పరిణామాలు కూడ బహిర్గతమైనాయి. మహిళలపై దౌర్జన్యము చేయాలని లేదా వారి హక్కులను కాల రాయాలనే ఉద్దేశముతో ధర్మ శాస్త్రము ఈ ఆదేశమును ఆదేశించలేదు. ఏ ఏ మార్గాలలో మహిళలకు నష్టము వటిల్లునో ఆయా మార్గల నుండి వారిని రక్షించడమే ధర్మ శాస్త్ర లక్ష్యం. అదే విధముగా ఏ ఏ మార్గాలలో మహిళలకు నష్టము వాటిల్లదో ఆయా మార్గలను అనుసరించుటకు మహిళలకు అల్లాహ్ తాలా అనాది నుండే స్వేచ్ఛను కల్పించినాడు. కావున పవిత్ర ఖుర్ఆన్ ఆదేశించిన విషయాలలో ఎంతో వివేకం, విజ్ఞత గలదు. ఒకవేళ ప్రపంచము ఆయా ఆదేశాలకు భిన్నముగా నడుచుకుంటున్నచో అందుకు తగిన నష్టాలను మూల్యముగా చెల్లించుకొనుచున్నది. కావున ఇస్లాం ఆదేశాలకు భిన్నముగా నడుచుకోవడం ప్రయోజనకరం కాదనడానికి ఇదే చక్కటి ఉదాహరణ."

(తఫ్సీరే కబీర్ సంపుటి 2, పుట 513)

మరల ఇస్లాం ధర్మము పురుషులకు తలాక్ ఇచ్చుటకు అనుమతి ఇచ్చినట్లే మహిళలకు కూడ ఖులహ్ తీసుకొనుటకు అనుమతి నిచ్చి వారికి ఉపకారం చేసింది. ఖులహ్ విధానంలో కూడ మహిళల పూర్తి హక్కులను ఇస్లాం ధర్మము కాపాడింది.

అదే విధముగా భర్తల ఆస్థిలో భార్యలకు వాటాను కేటాయించి ఇస్లాం ధర్మము మరల మహిళలపై ఉపకారం చేసింది. "**వల హున్న ర్రుబూఉ మిమ్మ తరక్తుం ఇన్ లం యకూల్లకుం వలదున్, ఫ ఇన్ కాన లకుమ్ వలదున్ ఫలహున్న స్సుమును మిమ్మా తరక్తుం మిం బాఅది వసియ్యతిన్ తూసూన బిహా అవ్ దైనిన్**" (నిసా:13). అనగా ఒకవేళ మీ ఇరువురికి సంతానం లేనిచో మీ భార్యలకు మీరు విడిచి వెళ్ళిన ఆస్థిలో నుండి నాలుగవ వంతు లభించును. ఒకవేళ మీకు సంతానం ఉన్నచో మీరు విడిచి వెళ్ళిన ఆస్థిలో నుండి మీ భార్యలకు 8 వంతు లభించును. ఈ భాగములు మీ వీలునామ మరియు మీ అప్పులు చెల్లించిన తరువాత మిగులు ఆస్థిలో నుండి చెల్లించబడును.

మరల ఇస్లాం ధర్మము ఒకవేళ భార్యలకు విడాకులు ఇచ్చినచో వారితో అనుచితముగా వ్యవహరిస్తూ, వారికి ప్రయోజనములు చేకూర్చుమని కఠినముగా ఆదేశించడమైనది. అన్ని రకాల కఠినత్వంల నుండి దురుసు వ్యవహారల నుండి దూరముండవలెనని కూడ హెచ్చరించినది.

మూర్ఖత్వపు కాలములో అరబ్‌లలో "ఏలా" మరియు "జహార్" అనే రెండు విచిత్ర దురాచారములు ఉండేవి. వీటి ద్వారా భర్తలు వారి భార్యలకు పూర్తిగా విడాకులు ఇచ్చేవారు కాదు, వారితో జీవితం గడుపేవారు కాదు. వారిని వారి ఆధీనంలో ఒక స్థిరాస్థిగా ఉంచుకునే వారు. ఏలా ను గూర్చి బఖ్రాహ్ అధ్యాయములోని 227వ సూక్తిలో గలదు, అదే విధముగా జహార్ గూర్చి ముజాదిలా అధ్యాయములోని 3, 4వ సూక్తిలో గలదు. మూర్ఖపు కాలములో మహిళలను వదిలి వేయు విధానం గల ఈ రెండు దురాచారములను అల్లాహ్ తాలా రద్దుపర్చినాడు. ఈ విధముగా ఇస్లాం ధర్మము మహిళలకు అన్యాయం జరుగకుండా, వారిపై దౌర్జన్యం చేయకుండా అన్ని మార్గాలను మూసివేసి వారికి ఉపకారం చేసెను.

ఇస్లాం ధర్మము సత్కార్యముల వలన లభించు ఉన్నత స్థాయిని, ఉన్నత శ్రేణిని పొందుటలో స్త్రీ, పురుషుల మధ్య ఎలాంటి తారతమ్యాలను ఏర్పాటు చేయలేదు. ఈ విషయంను గూర్చి అల్లాహ్ తాలా ఇట్లు తెలుపెను. إِنَّ أَكْرَمَكُمْ عِندَ اللَّهِ أَتْقَاكُمْ (**అల్ హుజరాత్: 14**). అనగా మీలో అత్యధికముగా నిష్టాపరతను పాటించే వారే అల్లాహ్ దృష్టిలో అందరి కన్న ఎక్కువ గౌరవనీయులు. అంతేగాకా ఒక విశ్వాసి స్థాయిని ఫిర్ఆన్ భార్య ఆసియా, మరియు హజ్రత్ ఏసు క్రీస్తు తల్లి హజ్రత్ మరియమ్ గార్లతో సమానముగా పోల్చిన ధర్మము కేవలం ఇస్లాం ఒక్కటే. **(తహరీమ్:12-13).**

ఇప్పుడు భార్యలతో మర్యాదగా వ్యవహరించు విషయమును గూర్చి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కొన్ని హదీసులను మీ ముందు ప్రస్తావించెదము. ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి: **ఖైరుకుం, ఖైరుకుం లి అహలిహి, వ అనా ఖైరుకుం లి అహలి** ( మిష్కాత్, బాబ్ ఇష్రతున్నిసా). మీ భార్యలతో ఉత్తముముగా వ్యవహరించే వారే మీలో ఉత్తములు. ఉత్తమముగా వ్యవహరించే మీ అందరి కన్న ఎక్కువ ఉత్తమముగా నేను వ్యవహరిస్తాను కావున నేనే అత్యున్నత ఉత్తముడిని.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహ్ అనుహు కథనం ప్రకారం ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: ప్రపంచము సుందరమైన సాధనముల సంత, ఒక పురుషుని కోసం అతి సుందరమైన సాధనం సద్గుణములు, సత్ప్రవర్తన గల భార్య.

**(ఇబ్నే మాజా, కితాబు న్నిఖాహ్, బాబ్ అఫజలున్నిసా)**

హ॥ఝ్రత్ అబూహుర్రైర (ర) కథనం ప్రకారం ఆం హ॥ఝ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: విశ్వాసులలో విశ్వాసం ప్రకారం అందరికన్న గొప్ప విశ్వాసుడు ఉన్నత సులక్షణాలు గలవారు. మీలో ప్రవర్తనల రీత్యా గొప్ప వారెవరనగా, తమ భార్యలతో ఉన్నతముగా, ఆదర్శవంతముగా వ్యవహరించు వారు.

(తిర్మిజి, కితాబు న్నిఖాహ్, బాబ్ హఖ్ఖల్ ఇమ్రఅతు అలా జౌజిఆ)

ఒకవేళ భార్య విశ్వాసంతో, విధేయతతో భర్త కుటుంబమును చక్కదిద్దుచూ, వారి సంతానానికి సరైన శిక్షణ నిచ్చినచో అట్టి భర్తలతో సమానముగా భార్యలు కూడ పుణ్యఫలములో భాగం పొందవచ్చును. హదీస్‌లో ఈ విధముగా గలదు. ఒకసారి అస్మ బింతు యజీద్ అన్సారి ఆం హ॥ఝ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు మహిళల ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చి ఇట్లు విన్నవించిరి: హుజూర్ మా తల్లి దండ్రులు మీ సేవకులగుదురు గాకా!, నేను మహిళల తరుపున ప్రాతినిధ్యం వహిస్తూ మీ వద్దకు వచ్చాను. అల్లాహ్ తాలా మిమ్ములను స్త్రీ, పురుషులకు న్యాయం చేయడం కోసం అవతరించెను. మహిళలమైన మేము కేవలం గృహాలకే పరిమితమైనాము. కాని పురుషులు మాత్రం సామూహికముగా నమాజ్‌లు, జుమాఅలు సల్పుచూ ఇతర ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. జనాజ నమాజ్ సల్పుతారు, ఒక హజ్ తరువాత మరొక హజ్ చేస్తారు. అన్నింటిని మించి అల్లాహ్ తాలా మార్గములో జిహాద్ చేస్తారు. ఎప్పుడైనా మీలో ఎవరైనా హజ్‌కు వెళ్ళిన, జిహాద్‌కు వెళ్ళిన మేము మీ పిల్లలను, మీ ఆస్థిని కాపాడుకుంటు ఇంటి వద్దే ఉంటాము. దూదితో నూలు ప్రోగు తీసి, దుస్తువులు కుట్టుతాము, మీ పిల్లల ఆలనా, పాలనా చూస్తూ వారికి విద్యా బుద్దులు నేర్పుతాము. ఈ విధముగా పురుషులు వారి కర్తవ్యములను నెరవేర్చుతారు, మేము మా బాధ్యతలను నెరవేర్చుతాము. అలాంటప్పుడు మేము కూడ పురుషులతో సమానంగా ప్రతిఫలమును పొందగలమా?. అస్మా అర్జిని ఆలకించిన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాల వైపు తిరిగి చూస్తూ ఈ మహిళ కన్న గొప్పగా, స్పష్టముగా తమ సమస్యలను, తమ వ్యాఖ్యమును మహిళల తరుపున విన్నవించువారు ఏవరైనా ఉన్నారా? అని ప్రశ్నించిరి. అందుకు అనుచర వర్గం హుజూర్ ఇంత స్పష్టముగా, గొప్పగా తమ వ్యాఖ్యము వినిపించగలదని మేము కూడ ఊహించలేదని సమాధానం ఇచ్చిరి. ఆ తరువాత హుజూర్ (స) అస్మా వైపు ముఖము త్రిపుచూ, ఓ మహిళా! బాగా గుర్తుంచుకో! ఎవరి ప్రాతినిధ్యం వహిస్తూ ఇక్కడికి వచ్చావో వారికి ఈ విషయమును తెలియజేయుము. తన బాధ్యతను నిర్వర్తించడం వలన ఎంత ప్రతిఫలం భర్తకు లభించునో, భర్త కుటుంబమును చక్కదిద్దుతూ, సగౌరవముగా చూసుకునే భార్యకు కూడ అంతే ప్రతిఫలము లభించును.

(ఉసదుల్ ఘాభతు ఫిల్ మాఅరుఫతి స్సఆబతి, సంపుటి 5, పుట 399. & అల్ అస్తియాబు ఫిల్ మారుఫతిల్ అస్సహాబి సంపుటి 2, పుట 726).

హ॥ఝ్రత్ అబూహుర్రైర (ర) కథనం ప్రకారం ఆం హ॥ఝ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: మహిళల శ్రేయస్సును, వారి క్షేమమును గూర్చి జాగ్రతలు పాటించుము. ఎందుకనగా మహిళలు ప్రక్క టెముకలతో సృష్టించబడ్డారు. అనగా వారిలో కూడ స్వాభావికముగా వంకర గుణము గలదు. ప్రక్క టెముకల పై భాగం చాలా వంకరగా ఉండును. కావున ఒకవేళ మీరు వాటిని సరిచేయుటకు ప్రయత్నించినచో అవి విరిగిపోవును. ఒకవేళ మీరు వాటిని యధావిధిగా వదిలి వేసినచో వాటి నుండి ప్రయోజనం పొందవచ్చును. కావున అదే విధముగా మీరు కూడ మహిళలతో వ్యవహరించగలరు. ఈ విషయంలో మీరు నా మాటను ఆలకించుము.

**(బుఖారి, కితాబుల్ అన్బియా, బాబ్ ఖల్క్ ఆదమ)**

హ॥ఝ్రత్ అబూహుర్రైర (ర) కథనం ప్రకారం ఆం హ॥ఝ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: ఒక విశ్వాసుడు తన విశ్వాసురాలైన భార్యను కోపగించుకోకూడదు, ద్వేషించరాదు. ఒకవేళ ఏదేని ఆమే ఒక ప్రవర్తన అతనికి అయిష్టం కల్గించినచో ఆమే మరొక ప్రవర్తన అతనిలో అభిమానంను కల్గించవచ్చును. ( అనగా భార్య ప్రవర్తనలు కొన్ని నచ్చకపోయినను, ఆమేలో భర్తకు నచ్చే ఎన్నో ప్రవర్తనలు ఉండవచ్చును. కావున అలాంటి ప్రవర్తనల వైపే అధికముగా శ్రద్ధ చూపగలరు.)

**(ముస్లిం, కితాబు న్నిఖాహ్, బాబ్ అల్ వసియ్యత్ బిన్నిసా)**

హ॥ఝ్రత్ ముఆవియా బిన్ హైదా (ర) కథనం ప్రకారం, నేను (హ॥ఝ్రత్ ముఆవియా) ఆం హ॥ఝ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇట్లు ప్రశ్నించితిని, ఓ దైవ ప్రవక్త!, భార్యకు చెందిన ఏమేమి హక్కులు భర్తపై గలవు?. అందుకు హుజూర్ (స) ఇట్లు సమాధానం ఇచ్చిరి: నీవు తిను పదార్థములను నీ భార్యకు తినుపించుము, నీవు ధరించు దుస్తువులకు సమానమైన దుస్తువులను నీ భార్యకు కొనిపెట్టుము, ఆమే ముఖముపై కొట్టకుము, ఆమేను అంద విహీనముగా మార్చకుము, ఒకవేళ నీవు ఆమేతో దూరముండ దలచినచో అది కూడ గృహములో ఉంటూనే దూరముండుము, గాని బయటకు వెళ్ళగొట్టకుము.

(అబూ దావూద్, కితాబు న్నిఖాహ్, బాబ్ ఫి హక్కుల్ ఇమ్రఅతు అలా జౌజఆ)

హ॥ఝ్రత్ ఇబ్నే అబ్బాస్ (ర) కథనం ఇలా గలదు, ఒక కన్య ఆం హ॥ఝ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వద్దకు వచ్చి, నా తండ్రి నాకు ఇష్టము లేకుండా నా వివాహంను నిశ్చయించాడని విన్నవించుకుంది. అందుకు ఆం హ॥ఝ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ నీకు ఇష్టమున్నచో ఆ యువకుడితో వివాహం చేసుకో, ఇష్టములేనిచో ఆ నిశ్చితార్థమును రద్దు చేసుకోగలవని సమాధానమిచ్చిరి.

**(అబూ దావూద్, బాబ్ ఫిల్ బకర యుజవ్విజుహా అబూహా)**

హ॥ఝ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: “ మహిళలతో వాగ్విద్వాము చేయువారు నా దృష్టిలో అసమర్థుడు, పిరికి పంద.”

**(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 387).**

మరొక సందర్భములో వారు (అ) ఇట్లనిరి: “మహిళల నీచమైన పనులు గాకుండా వారి అలకలు, నిట్టూర్పులన్నింటి భరించడంలో పురుషులకు ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు. పురుషులై ఉండి కూడ స్త్రీలతో గొడవపడు వారిని చూసినచో నాకు చాలా సిగ్గు వేస్తుంది. అల్లాహ్ తాలా మనలను పురుషులుగా సృష్టించాడు. ఇది అతడు మనకిచ్చిన ఒక గొప్ప వరం. అందుకు కృతజ్ఞత స్త్రీలతో మృదు మధురముగా, కోమలంగా వ్యవహరించడం.”

**(సీరతు హ॥ఝ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, సేకరణ, యాకూబ్ అలి ఇర్ఫాని (ర) పుట 400)**

భార్యలతో సత్ప్రవర్తనగా వ్యవహరించుటకు తగిన ఇస్లాం యొక్క అందమైన, అరుదైన బోధనలను కొన్నింటిని మాత్రమే మీకు ఉదాహరణగా పేర్కొనడం జరిగింది. అంతేగాకా మరే ఇతర ధర్మము తన ధర్మ గ్రంథము నుండి ఇలాంటి విలువలతో కూడిన బోధనలను ప్రవేశపెట్టలేదని మేము ఎంతో నమ్మకంగా చెప్పగలము. ముసల్మానుల తప్పుడు నడవడికను చూపిస్తూ ఇస్లాం ధర్మము మహిళలకు సమానత్వంను కల్పించడం లేదని ప్రచారం చేయడం ఇది చాలా అన్యాయం, దౌర్జన్యం. (సమాప్తం)

✡ ✡ ✡

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***“అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహీం వనవూజుబిక మిన్ షురూరిహీం”***

( 12 పేజి తరువాత)

మొదలైనది. ఖిలాఫతె రాషిదహ్‌లోని మూడవ ఖలీఫా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అమరత్వము తరువాత ముస్లిం సమాజములో ప్రారంభమైన కుట్రల పరంపర తరువాతి ఐదు సంవత్సరములలో జరిగిన యుద్ధములు, రక్తపాతము వలన ఖిలాఫత్‌ను అంతమొందించినది. ఇస్లాం ప్రపంచము ఎంతటి విభేదమునకు గురైనదనగా ముస్లిం సమాజము వర్గముల రూపంలో ముక్కలైనది. వారి విశ్వాసములు, అభిప్రాయములు కూడ మారిపోయినవి. రక్తపాతము, పరస్పర ద్వేషముల బాధాకరమైన పరంపర మొదలై నేటి వరకు తగ్గే సూచన లేదు. ఇటువంటి గాఢాంధాకార కాలము గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. దానిని హుజైఫ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి.

అనువాదము: "ప్రవక్తృత్వము అల్లాహ్ కోరినంత కాలము వరకు మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫతె (రాషిదహ్) ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం కఠినమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం క్రూరమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. ఆ తరువాత ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడును. ఆ తరువాత వారు మౌనము వహించిరి".

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 404)

అనగా ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడు ఖిలాఫత్ రెండు కాలముల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తనందించిరి. వాటి మధ్య కాలములో ప్రాపంచిక రాజరికము ఏర్పడును. మొదటి కాలపు ఖిలాఫత్ హజ్రత్ అబూబకర్ రజి ద్వారా ఏర్పడినది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో భవిష్యవాణి الخلافة ثلاثون سنةً (మిష్కాత్:436) అనగా ఖిలాఫత్ 30 సంవత్సరములు నడుచును ప్రకారము 30 సంవత్సరముల తరువాత హిజ్రి 40వ సం॥లో హజ్రత్ అలి కరముల్లాహ్ వజ్‌హహు అమరత్వముతో ఈ ఖిలాఫతె రాషిదహ్ ముగిసినది. అనంతరం హిజ్రి 41వ సం॥ నుండి హజ్రత్ అమీర్ ముఆవియా రజి ద్వారా బనూ ఉమయ్యహ్ ప్రభుత్వము ఏర్పడినది. అనంతరం హిజ్రి 132 సం॥లో మర్వాన్ సాని తరువాత అబుల్ అబ్బాస్ అబ్దుల్లాహ్ బిన్ సఫాహ్ ద్వారా బనూ అబ్బాస్ ప్రభుత్వము ఏర్పడినది. దీని పరంపర హిజ్రి 656 సం॥ వరకు కొనసాగి అల్‌ముతసిమ్ బిల్లాహ్ హయాంలో ముగిసినది. ఈ విధముగా ఖిలాఫత్ రాజరికములో మారి క్రూర, కఠిన ప్రభుత్వముల ఒక సుదీర్ఘ, ఇబ్బందులతో కూడిన కాలమునుగడుపుచు ముహమ్మదీయ సమాజము ఈ చివరి కాలమునకు చేరినది. ఇందులో అల్లాహ్ తఆలా తన ప్రత్యేక నిర్ణయము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాంను పంపి మరొక్కసారి ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ పరంపరను హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం మరణము తరువాత క్రీ.శ. 1908 లో స్థాపించెను. ఈ క్రమంలో ఏప్రిల్ 2003 సం॥ నుండి అహ్మదియ్య జమాఅత్ ఐదవ ఉత్తరాధికారి సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారున్నారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మౌనముతో ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ ఈ ద్వితీయ కాలము శాశ్వతమైనదని సంజ్ఞ చేసినట్లు మా విశ్వాసము. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తమ రచన అల్ వసియ్యత్ పుట 7 లో ఇది శాశ్వతమైనదని శుభవార్తనిచ్చుచు ఇట్లనిరి.

"కనుక ఓ చిరంజీవులారా! అల్లాహ్ పద్ధతి ఆది నుండి కొనసాగుచున్నదేనగా అల్లాహ్ తఆలా రెండు పద్ధతులను చూపుచున్నాడు. తద్వారా వ్యతిరేకుల రెండు సంతోషములను తిరస్కరించి చూపును. ఇప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతిని వీడుట సాధ్యము కాదు. కనుక నేను మీకు తెలిపిన ఈ విషయము వలన బాధ పడకుము. మీ హృదయములు ఆందోళన చెందకూడదు. ఎందుకనగా మీరు ద్వితీయ నిర్ణయమును దర్శించుట కూడ తప్పనిసరి. దాని రాక మీ కొరకు మంచిదే. ఎందుకనగా అది శాశ్వతమైనది. దాని పరంపర ప్రళయ దినము వరకు అంతము కాదు. నేను వెళ్లిపోనిదే ఆ ద్వితీయ సాంప్రదాయము రాలేదు. కాని నేను వెళ్లిపోయిన తరువాత అల్లాహ్ తఆలా ఆ ద్వితీయ సాంప్రదాయమును మీ కరకు తీసుకొచ్చును. అది సదా మీతోనే యుండును".

పాఠకులారా! పవిత్ర ఖుర్‌ఆన్‌లోని నూర్ అధ్యాయపు ప్రవక్తృత్వ సూక్తిలోని దైవ వాగ్దానము, చివరి కాలములో ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ మరల ఏర్పాటు గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము మేరకు నేటి కాలములో ముస్లిం సమాజ ఐక్యత, కేంద్రీకము ఈ గొప్ప బహుమానముతోనే ముడిపడియున్న విషయము విధితమే. ఖిలాఫత్ వ్యవస్థ ఏర్పాటు, ధృఢత్వము తప్ప మరే ఇతర ప్రాపంచిక ఉద్యమము, ఉపాయము ముస్లిముల ప్రస్తుత క్షీణత, దుర్భర స్థితి, విభేదము, విచ్చలవిడితనమును దూరము చేయుటలో, ఇస్లాం వైభవము, విజయమును నిరూపించుటలో సఫలము కాజాలదు. ఇటువంటి కాలము గురించే భవిష్యవాణి రూపంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపదేశము గలదు. దానిని హజ్రత్ హుజైఫ రజి ఉల్లేఖించినారు. ముస్లిముల క్షీణతను ప్రస్తావించుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

"పీడనముతో కూడిన సంధి కాలము వచ్చును. జమాఅత్ వర్గములకు గురి అగును. అప్పుడు మహా వైభవోపేతుడైన అల్లాహ్ ఖలీఫా అప్పుడు భూమిపై యుండి, నిన్ను వీపుపై కొట్టి, నీ ధనము తీసుకున్నను నీవు అతని మాట విని అతని పట్ల విధేయత వహించుము, ఎవరు లేకున్నచో వృక్షపు మొదలు పట్టుకొని యుంటూ మృతి చెందుము. (శాశ్వతముగా అందరితో విడిపొమ్ము)".

(ముస్తద్‌రక్ ఇమామ్ హాకిమ్ కితాబుల్ ఫితన్ అల్‌మలామిమ్ భాగము 4 పుట 432, 433)

ఇంకను ఇట్లనిరి.

فان رأيت يومئذ خليفة الله فى الأرض فالزمه وان نُهك جِسمُك وأُخذ مالُك

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 3,4)

అనగా ఇటువంటి విభేదము, క్షీణత సమయమున నీవు భూమిపై అల్లాహ్ ఖలీఫాను చూచినచో నీ శరీరము పీక్కున్నా, నీ ధనము లాక్కున్నా అతనితో గట్టి సంబంధము ఏర్పరచుకొనుము. అనగా ప్రాణ, ధన త్యాగము సమర్పించుచు ఆ దైవ వరమును గౌరవించుచు దానితో ముడియుండుము".

పాఠకులారా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులు ఒక గొప్ప భవిష్యవాణి కలిగియున్నవి. నేటి ఇస్లాం ప్రపంచ ఆందోళన, అశాంతి, వర్గ పోరు, పరస్పర రక్తపాతమును సూచించుచన్నవి. దీని ఏకైక చికిత్స ప్రవక్తృత్వ విధానములో ఏర్పడు ఖిలాఫత్‌తో కలిసియుండుటయే అని నిర్ణయించిరి. ఈ ఉద్దేశము కొరకే ముస్లిం ఉలమాలు, పండితులు, మేధావులు కూడ పదే పదే ముస్లిములకు ఈ విషయమును సూచించుచు వచ్చినారు.

ఇస్లాం మేధావి మౌలానా అబ్దుల్ మాజిద్ దరియాబాది ఇట్లు వ్యాఖ్యానించిరి.

"ఇంత విభేదము, వర్గ పోరు ఏర్పడినను ఇరాక్ ముఖము ఎటున్నది, సీరియా ముఖము ఎటున్నదో, ఈజిప్టు ఎటు, హిజాజ్ ఎటు, యమన్ గమ్యం ఏది, లిబనాన్‌ది ఏదో ఎవరికి ఆలోచన కలగడం లేదు. ఒక్క ఖిలాఫతె ఇస్లామియ నేడు యుండినచో ఇంత చిన్న చిన్న ముక్కలలో ముస్లిం రాజ్యమెందుకు విడిపోయేది. ఖిలాఫత్ రద్దు శిక్షణను తుర్కీ, ఇతర పాలకులు నేటి వరకు అనుభవించుచున్నారు. ఖిలాఫత్‌ను వీడి చిన్న చిన్న జాతుల ఏ రాగమును షైతాన్ ఊదినదో దానిని తమ ఆలోచనల నుండి తొలగించడం లేక పోతున్నారు". (అఖ్బార్ సిద్ఖె జదీద్ లఖ్నో క్రీ.శ. 1 మార్చి 19874)

మౌలానా సయ్యద్ అబుల్‌హసన్ అలి నద్వీ "15వ శతాబ్దిలో ఇస్లాం ప్రపంచ పది సూత్రముల కార్యక్రమము" శీర్షికన ఇట్లు వ్రాసినారు.

"ఏ ముస్లిం ఖిలాఫత్ అనివార్య సంస్థ, పవిత్ర వ్యవస్థను స్థాపించాలని ముస్లిములు ఆదేశించబడిరో దానినే నేడు వారు కోల్పోయినారు. దానిని పోగొట్టుకొనిన నష్టపరిహారమును విభిన్న రకాలుగా వారు చెల్లించుచున్నారు". (అఖ్బార్ తామీరె హయాత్ లఖ్నో క్రీ.శ. 25 అగస్టు 1988)

(రాబోవు సంచికలో)

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 24 AUG 2017 Issue No. 34

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌తోనే ముస్లిముల ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును

### ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్,

**ఉపన్యాసకులు:** గౌ॥ ముహమ్మద్ కరీముద్దీన్ షాహిద్ ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్

وَاعْتَصِمُوا بِحَبْلِ اللّٰهِ جَمِيعًا وَّلَا تَفَرَّقُوا وَاذْكُرُوا نِعْمَةَ اللّٰهِ عَلَيْكُمْ إِذْ كُنْتُمْ أَعْدَاءً فَأَلَّفَ بَيْنَ قُلُوبِكُمْ فَأَصْبَحْتُمْ بِنِعْمَتِهِ إِخْوَانًا

(ఆలె ఇమ్రాన్:104) అనగా మీరందరు కలిసికట్టుగా అల్లాహ్ సూత్రమును పట్టుకొనుము. మీలో మీకు విభేదములుండరాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకమందుంచుకొనుము. మీరు పరస్పరము శత్రువులగానున్నప్పుడు అతడు మీ హృదయములను ప్రేమతో ఏకమొనర్చెను.

గౌ॥ శ్రోతలారా! ఈ పవిత్ర సూక్తిలో ముస్లిం సమాజ ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన కొరకు అనుభవ పూరిత ఒక సూత్రమును అల్లాహ్ తఆలా తెలిపెను. అనగా మీరు ఏకము కాదలచినచో, మీరు పరస్పర విభేదములు, కలహములను విడిచి వర్గ పోరుతో మోక్షము పొందదలచినచో, మీరు స్వయముగా కూడ సుఃఖశాంతులతో యుంటూ ప్రపంచములో శాంతి, సంధికి నాయకులు కాదలచినచో దీనికి ఒక్కటే మార్గము గలదు. అదేమనగా మీరు అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకొనుము. ఇదే మిమ్ములను విభేదము, కలహము నుండి రక్షించును. మీ హృదయముల నుండి కోపము, అసూయ, పరస్పర శత్రుత్వ భావములను తొలగించి మీ హృదయములలో ఆప్యాయత, అనురాగ భావమును ఏర్పరచి మిమ్ములను సోదరులుగా మార్చివేయు మార్గము ఇదొక్కటే. తద్వారా మీ ఐక్యత కొనసాగును. మీలో జాతీయ, సామాజిక ఐక్యత ఏర్పడును. ఈ ఐక్యతయే ఏకైక సమాజము, ప్రపంచ శాంతి స్థాపనకు ఆధారమగును.

శ్రోతలారా! అల్లాహ్ సూత్రమనగా పవిత్ర ఖుర్ఆన్ ఇస్లాం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత, విశ్వాసుల సమూహామును అనుసరించుట అని పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషకులు వెల్లడించినారు. కాని ఈ విషయములన్నిటితో పాటు వాస్తవానికి ప్రవక్తృత్వము, ఖిలాఫత్ ఉనికియే అల్లాహ్ సూత్రము. ఎందుకనగా ప్రవక్తృత్వము లేనిదే అల్లాహ్ శాసనము, దాని విధేయత సాధ్యము కాదు. విశ్వాసుల సమూహామును కూడ అనుసరించరాదు. ఆంహజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పాటైన ఖిలాఫతే అల్లాహ్ సూత్రము. దాని ద్వారనే సమాజ ఐక్యత ముడిపడియున్నది.

హజ్రత్ అబూదర్ద రజియల్లాహు అన్హు ఇట్లు ఉల్లేఖించిరి.

"اِقْتَدُوْا بِالَّذَيْنِ مِنْ بَعْدِي أَبِي بَكْرٍ وَعُمَرَ فَإِنَّهُمَا حَبْلُ اللّٰهِ الْمَمْدُوْدُ فَمَنْ تَمَسَّكَ بِالْعُرْوَةِ الْوُثْقَى الَّتِي لَا انْفِصَامَ لَهَا."

(తఫ్సీర్ అద్దుర్రుల్ మన్సూర్ భాగము 1 పుట 584 ముద్రణ దారుల్ కుతుబుల్ ఇల్మియ్యా బేరూత్)

అనగా నా తరువాత అబూబకర్ రజి, ఉమర్ రజిను అనుసరించుము. ఎందుకనగా వీరిద్దరు అల్లాహ్ పొడుగాటి త్రాళ్లు. వీరిద్దరిని అనుసరించిన వారు ఎన్నడు విరగని కడియంను పట్టుకున్నట్లే.

దీనితో స్పష్టమైనదేమనగా ప్రవక్తృత్వము తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపర ద్వారనే ముస్లిముల ఐక్యత, మానవ జాతి కొరకు ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును.

ఇదొక చరిత్రాత్మక వాస్తవికత. అనగా మానవజాతికే మచ్చ తెచ్చిన అవిశ్వాసము, దుర్మార్గము అధర్మము, మార్గభ్రష్టత్వము, హింస, దౌర్జన్యము తీవ్ర స్థాయికి చేరిన సమయములో అల్లాహ్ తఆలా క్రీ.శ. 610లో అరబ్‌లోని మహా నగరము మక్కాలో హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఇస్లాంను ప్రారంభించెను. అరబ్ జాతి మూర్ఖ, పశువుల లక్షణములు గల, సద్గుణములు లేమితనము, అన్ని రకాల దుష్ప్రవర్తనలు, నిర్లజ్జతపై గర్వము పడేవారు. అహంకారము, తిరుగుబాటు స్వభావము కలిగిన జాతిగా యుండెను. వారి బానిసత్వమును అవలంభించి, అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకున్నారు. కనుక వారి పరిస్థితి పూర్తిగా మారిపోయినది. వారు మూర్ఖుల నుండి మానవులు, మానవుల నుండి సత్ప్రవర్తనలు గల మానవులు, సత్ప్రవర్తనలు గల మానవుల నుండి దైవము గల వారిగా దైవము గల వారి నుండి దైవ స్వరూపులుగా మారిరి.

ఒకరు మరొకరి రక్త పిశాచులుగా యున్నవారు రక్త సంబంధములు కూడ తెల్లబడేలా పరస్పరం సోదరులుగా మారి పోయిరి. చిందర వందరమైన, అహంకారము గల జాతి శీశమును కరిగించిన గట్టిన గోడ వలె ఏకమైరి. అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.

ఇంకను ఇట్లనిరి.

"అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవి వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్థనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు."

(బరకాతుద్దుఆ - రూహాని ఖజాయిన్ సంపుటి 6 పుట 10,11)

మొదటి కాలపు గౌ॥ అనుచరులలో ప్రపూర్ణ జీవనుడు, స్వయంభువు, సర్వస్థితి కారణుడు ఏకైక అల్లాహ్ పట్ల సజీవ విశ్వాసము, నమ్మక నిధి కలిగియుండుటయే వారి ఆచరణ శక్తి రహస్యము. వారి విజయము, సఫలమునకు అసలు కారణము వారి ధార్మిక, ప్రవర్తన, ఆధ్యాత్మిక గొప్పతనమే. అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకోవడమే అన్నిటి కంటే గొప్ప విషయము.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారమే ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌నే ముస్లిములు ఆశ్రయించిరి. అప్పటి అతి ధృఢమైన ప్రభుత్వములైన ఈరాన్, రోమ్‌ను జయించినటువంటి ఐక్యత వారిలో ఏర్పడినది. ఖులఫాల పేరు వినగానే ఖైసర్, కిస్రాల వెన్నులో కూడ వణుకు పుట్టేది. వారి ఆదేశములను తూచ పాటించడం తమ కర్తవ్యముగా భావించేవారు. కాని కాలము గడుస్తున్న కొద్ది ముస్లిములు తమ ఈ విశిష్టతలను వీడసాగినారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌ను అంతమొందించినప్పుడు వారిలో బాహ్యాంతర క్షీణత

( 11 వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz